Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక : 337 పేజీలు 8 వెల : 5 బుధవారం 14 మే 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజి |
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

# ధర్మ సంస్థాపన కోసం ఆయుధం పట్టాల్సిందే

ఇప్పుడు సాధించిన స్కోర్‌ల పట్ల కొంచె నిరుత్సాహంగా ఉన్న వారికి ఒక విషయం చెప్పాలనుకుంటున్నా. ఒక్క పరీక్ష మిమ్మల్ని ఎప్పటికీ నిర్వచించలేదు. మీ ప్రయాణం ఇంకా చాలా పెద్దది. మీ బలాలు మార్కుల పట్టికను మించిపోతాయి. ఎన్నో గొప్ప విషయాలు ఎదురుచూస్తున్నందున మీరు విశ్వాసంతో ముందుకు సాగండి. కొత్త విషయాలు నేర్చుకోవాలన్న ఉత్సుకతతో ఉండండి"

- అది మన సంప్రదాయం..విధానం కూడా
- వీర సైనికులు అందరికీ సెల్యూట్ చేస్తున్నా
- ప్రపంచమంతా మార్మోగిన ఆపరేషన్ సిందూర్ నినాదం
- యుద్ధక్షేత్రంలో జై భారత్ మాతా నినాదాలు
- ఆదంపూర్ ఎయిర్‌బేస్‌ను సందర్శించిన మోడీ
- సైనికులకు సెల్యూట్ చేసి ముచ్చటించిన ప్రధాని



2లో



# రూ.1,34,208 కోట్ల ఆదాయం లక్ష్యం

### 30 ఏళ్ల ఫలితాల ఆధారంగా ప్రణాళికలు సిద్ధం

### అధికారులకు చంద్రబాబు దిశానిర్దేశం

అమరావతి: అక్షర క్రమంలో దేశంలోనే అగ్రస్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధిలో సైతం ఆ స్థానంలో నిలిపేందుకు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందులోభాగంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు చేపట్టింది. అలాగే దేశంలో రాజధాని లేని రాష్ట్రంగా ఇంతకాలం ఉన్న రాష్ట్రానికి రాజధాని అమరావతి నిర్మాణం కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. అదే విధంగా రాష్ట్రంలో ఆదాయం పెరుగుదల కోసం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఆ క్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు.. ఆదాయ మార్గాలపై దృష్టి పెట్టారు. లోతైన అధ్యయనంతోనే రాష్ట్ర ఆదాయంలో పెరుగుదల కనిపిస్తోందని స్పష్టం చేశారు. మంగళవారం రాజధాని అమరావతిలో ఉన్నతాధికారులతో ఆదాయార్జన శాఖలపై సీఎం చంద్రబాబు నాయుడు సమావేశమై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ఏడాది రూ.1,34,208 కోట్ల ఆదాయం లక్ష్యమని తెలిపారు. 30 ఏళ్ల ఫలితాల ఆధారంగా



ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఇక సాంకేతికత వినియోగం ద్వారా పన్ను ఎగవేతలకు చెక్ పెట్టవచ్చునని చెప్పారు. అంతర్జాతీయంగా ఎర్ర చందనం విక్రయాలకు కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే పట్టుకున్న దుంగలను అమ్మడం ద్వారా ఆదాయాం సమకూర్చేందుకు ఆలోచన చేయాలన్నారు. ఇతర రాష్ట్రాల అక్రమ మద్యాన్ని రాష్ట్రంలో నిరోధించాలన్నారు. అందుకు తగినట్లుగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బంగారం కొనుగోలు చేస్తున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ముందు వరుసలో ఉందని.. కానీ పన్ను ఆదాయం మాత్రం ఆ స్థాయిలో లేదని ఆయన పెదవి విరిచారు. ఈ విషయంపై దృష్టి సారించాలని ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. కర్ణాటక, తమిళనాడులలో ఆర్టీసీ ఆదాయం పెరుగుతున్నా.. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఆశించిన స్థాయిలో ఎందుకు పెరగడం లేదని ఆయన సందేహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ లేని లోటు మన రాష్ట్రం పూడ్చుకోవాల్సిన అవసరం ఉందని సీఎం చంద్రబాబు నాయుడు అభిప్రాయపడ్డారు.



2లో

## నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు

### సెన్సెక్స్ దాదాపు 700 పాయింట్లు నష్టం




2లో

## పంజాబ్‌లో కల్తీ మద్యానికి 15మంది బలి

# ఐటి,ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ఐదు లక్షల ఉద్యోగాలు

### ఐటీ హబ్‌గా విశాఖను తీర్చిదిద్దాలన్న లక్ష్యం

### ఉన్నతాధికారులతో సమీక్షలో లోకేశ్ వెల్లడి

అమరావతి: రాష్ట్రానికి వచ్చేందుకు 91 పెద్ద కంపెనీలు సిద్ధంగా ఉన్నాయని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. పెద్ద కంపెనీలకు అవసంమైన అనుమతులను త్వరితగతిన మంజూరు చేసేందుకు ప్రతి కంపెనీకి ఒక నోడల్ ఆఫీసర్‌ను నియమించాలని అధికారులను ఆదేశించారు. ఉండవల్లిలోని నివాసంలో ఐటీ,



ఎలక్ట్రానిక్స్ శాఖల ఉన్నతాధికారులతో లోకేశ్ సమీక్షించారు. వేగవంతంగా యూనిట్ల స్థాపనకు ప్రభుత్వ యంత్రాంగం చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఐటి,ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ఐదు లక్షల ఉద్యోగాల కల్పనే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. మే నెలాఖరుకు మన మిత్రా ద్వారా 400 సేవలు అందుబాటు-లో ఉంటాయన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల యాప్‌లు, జీవోలు సింగిల్ ఫ్లాట్ ఫాం మీదకు తీసుకురావాలని ఉన్నతాధికారులను మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు.విశాఖ నగరాన్ని అత్యాధునిక సాంకేతికతల కేంద్రంగా, ఐటీ హబ్‌గా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం ప్రణాళికలు రూపొందించాలని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో యూనిట్ల స్థాపనకు ఆసక్తిచూపుతున్న కంపెనీల పెట్టుబడులు, ఉద్యోగాలపై మంత్రి సమీక్షించారు. ఇప్పటి వరకు 91 ఐటీ-, ఎలక్ట్రానిక్స్

మిగతా 2లో



# రాష్ట్రంలో నారావారి నరకాసుర పాలన

### మహిళలకు రోణ లేకుండా పోయింది

### మాజీ మంత్రి ఆర్కే రోజా వ్యాఖ్య

అమరావతి:రాష్ట్రంలో నారావారి నరకాసుర పాలన నడుస్తుందని మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత ఆర్కే రోజా వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం పాలన, సీఎం చంద్రబాబు కుటుంబంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ మహిళా కార్యకర్తలు నారావారి నరకాసుర వధ చేసేందుకు నడుం బిగించాలి అంటూ పిలుపునిచ్చారు... చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక అరాచకాలు, అఘాయిత్యాలు, అక్రమ కేసులు, అవమానాలు, అత్యాచారాలు, వేధింపులు.. ఇవే సూపర్ సిక్స్‌లు అంటూ ఎద్దేశా చేశారు.. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ఏమేమి హామీలు ఇచ్చారు..

ఏమేమి నెరవేర్చారో అందరికీ తెలుసన్నారు.. ప్రతీ కుటుంబం గత ప్రభుత్వ హయాంలో లబ్ది పొందారు.. కూటమి ప్రభుత్వం ఆ పార్టీ మహిళలను కూడా మోసం చేసిందని మండిపడ్డారు.. ఉగ్రవాదులకు మనకు మధ్య జరిగిన యుద్ధంలో ముందుంది నడిపిందే మహిళలు అని ప్రశంసించారు. అయితే, సోషల్ మీడియాలో మహిళలను ఎలా టార్గెట్ చేయాలో టీడీపీ వాళ్ల నేర్పిస్తూ ఆర్గనైజ్డ్ క్రైమ్ చేస్తున్నారని ఫైర్ అయ్యారు.. అధికారంలో ఉన్నా.. లేకున్నా జగనన్న ఎప్పుడూ మహిళలకు అండగా ఉంటారని మాజీ మంత్రి ఆర్కే రోజా వ్యాఖ్యానించారు.

# మురళీనాయక్ కుటుంబానికి జగన్ పరామర్శ

### 25లక్షల ఆర్థిక సాయం ప్రకటన

వీర జవాను మురళీ నాయక్ జీవితం స్పూర్తి దాయకం అని.. ఆయన త్యాగానికి ప్రజలంతా రుణపడి ఉండాలన్నారు.



2లో

# రైతుల ఆత్మహత్యలకు మీరే కారణం



2లో



2లో

Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018
ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

## సంపాదకీయం

# కాల్పుల విరమణపై విమర్శలు తగవు !

యుద్ధాన్ని అర్ధాంతరంగా అపారు. అమెరికా పెత్తనమేంటి..? ఎవరిని అడిగి కాల్పులు ఆపారు.. ఎందుకు పాక్‌పై పూర్తిస్థాయి దాడికి పూనుకోలేదు. పాక్ జుట్టు చేతికి అందే సమయంలో మోడీ లొంగిపోయారు. ఇలా రకరకాల ప్రశ్నలు ఇప్పుడు మోడీ లక్ష్యంగా సంధిస్తున్నారు. ఇదే సమయంలో కాంగ్రెస్ వారు ఓ అడుగు ముందుకు వేసి ఆనాడు ఇందిరా గాంధీ ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గలేదని, నాటి ఆమె ప్రసంగాలను సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. నిజానికి మోడీ అమెరికా లేదా,పాక్‌కు తలొగ్గారని ఎవరైనా అనుకుంటే భ్రమే అవుతుంది. ఎందుకంటే ఆయన ప్రసంగం విన్నవారు ఈ భ్రమల నుంచి బయటపడాలి. మోడీ ఎక్కడా రాజీపడలేదు. అలాగే పాకిస్థాన్‌కు గతంలో కన్నా గట్టి దెబ్బ కొట్టారు. అంతే కాకుండా కాచుకో అని హెచ్చరించారు. తోక ఝాడిస్తే పాక్ మసవుతుందని నిరూపించారు. ఉగ్రవాదులను ఉసిగొల్పితే నేరుగా పాక్‌పై దాడి చేస్తామని హెచ్చరించారు. ఇక ఇందిర విషయానికి వస్తే..1971లో బంగ్లాదేశ్ విముక్తితో బాగుపడ్డది బంగ్లా తప్ప భారత్ కాదు. కొత్తగా దేశం అవతరించింది. అదికూడా మనకు పక్కలో బల్లెంలా తయారయ్యిందని ఇటీవలి ఘటనలు రుజువు చేస్తున్నాయి. అక్కడా హిందువులను ఊచకోత కోశారు. కనీస కృతజ్ఞత లేకుండా బంగ్లాదేశం నేతలు వ్యవహరిస్తున్నారు. ఇకపోతే ఆనాటి యుద్ధం లో 93వేల మంది పాక్ సైనికులు పట్టుబడితే ఉదారంగా వదిలేశారు. ఆనాడే పట్టుబట్టి పివోకెను స్వాధీన పరచుకునే అవకాశం ఉన్నా వదిలిపెట్టారు. ఇదీ ఇందిరాగాంధీ నిర్వాకం. ఆనాడు గట్టిగా బుద్ధి చెబితే ఇప్పుడు భారత్‌కు ఉగ్రవాదుల సమస్యలు వచ్చేవి కావు. ఈ విషయాన్ని కాంగ్రెస్ నేతలు గుర్తు పెట్టుకుంటే మంచింది. అన్నింటికన్నా ముఖ్య విషయమేంటంటే ఆపరేషన్ సింధూర్ కేవలం ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసేందుకు మాత్రమే ఉద్దేశించినది. ఈ క్రమంలో పాక్ కాల్పులకు తెగబడగా మన సైనిక దళాలు మరో అడుగు ముందుకు వేసి పాక్‌ను చావుదెబ్బ కొట్టాయి. మరో వందేళ్లయినా కోలకుకోకుండా సర్వనాశనం చేశాయి. పహల్గాంలో ఉగ్రమూకలు కర్కశంగా దాడి చేసి 26 మందిని హతమార్చిన తర్వాత రగిలిపోయిన ప్రధాని పాకిస్థాన్‌పై దాడికి త్రివిధ దళాలను సిద్ధంచేసి ప్రతిదాడులకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి మోడీ తీసుకున్న నిర్ణయాలను ప్రపంచంతో పాటు దేశం కూడా శ్లాఘిస్తోంది. ఇంటా బయటా ఆయన ప్రతిష్ఠ అమాంతంగా పెరిగింది. పహల్గాంలో యాత్రికుల మతం తెలుసుకొని మరీ పురుషులను మాత్రమే చంపి మన మహిళల పసుపు కుంకుమలను ఉగ్రవాదులు చెరిపేయడంతో దేశ ప్రజలందరిలోనూ ప్రతీకారేచ్ఛ రగిలిపోయింది. పాకిస్థాన్‌కు సరైన గుణపాఠం చెప్పాల్సిందేనని దేశ ప్రజలంతా నినదించారు. దీంతో ఇదే అదనుగా భావించిన ప్రధానమంత్రి... పాక్‌పై ప్రారంభించిన ప్రతిదాడులకు 'ఆపరేషన్ సిందూర్' అని వ్యూహాత్మకంగా నామకరణం చేశారు. ఏ మహిళల నుదుటిపై సిందూరం తుడిచివేయబడిందో అదే సిందూరం పేరిట ఆపరేషన్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఆపరేషన్‌కు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియాకు తెలియజేసే బాధ్యతను ఇద్దరు మహిళా సైనికాధికారులకు అప్పగించారు. ప్రధాని మోదీ చతురతకు ఇది నిదర్శనంగా చెప్పుకోవాలి. ఈ క్రమంలో లక్ష్యం నెరవేరింది. పాక్ గడ్డపై 9 ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశారు. తరవాత పాక్ దీనికి కట్టుబడి అభినందించకుండా ఉగ్రవాదులకు అండగా నిలిచింది. అకారణంగా భారత్‌పై కాల్పులకు తెగబడింది. దీంతో భారత్ ధీటుగా సమాధానం ఇవ్వండంతో చివరకు దానికి చావుదెబ్బ తప్పలేదు. ఎయిర్‌బేస్‌లు దెబ్బతిన్నాయి. అణుస్థావరంపై దాడి జరిగింది. చివరకు కోలుకోలేని స్థితిలో కాళ్లబేరానికి వచ్చింది. మనం నేరుగా చెబితే ఒప్పుకోమన్న భయంతో అమెరికాను వేడుకుంది. అమెరికా ద్వారా పాకిస్థాన్ రాయబారాలు

నడిపి కాల్పుల విరమణకు ఒప్పించింది. శనివారం సాయంత్రం 5 గంటల నుంచి అనూహ్య రీతిలో ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ అమలులోకి వచ్చింది. ఇది ఒకరకంగా శుభ పరిణామంగా చూడాలి. ఎందుకంటే ఆపరేషన్ సింధూర్ ముగియలేదని మోడీ తేల్చారు. సైన్యం కూడా తేల్చింది. ఏమాత్రం అల్లరి జరిగినా ఈసారి దాడికి రెడీగా ఉంటామని, సింధూర్ ముగియలేదని తేల్చి చెప్పాం. ఉగ్రవాదాన్ని, చర్చలను ఒకేగాటిన కట్టలేమని చెప్పారు. నీళ్లను రక్తాన్ని కలిపి పారించలేమన్నారు. పివోకె, ఉగ్రవాదంపైనే తదుపరి చర్చలని కూడా మోడీ తేల్చారు. ఇవి గ్రహించకుండా పాక్పై కాల్పుల విరమణ గురించి విమర్శలు చేసేవారు గతాన్ని, ప్రస్తుతాన్ని గమనించి మాట్లాడితే మంచిది. ఇకపోతే పాక్ ఉగ్రవాదులు మత ప్రాతిపదికన మారణహోమం సృష్టించడం ద్వారా మన దేశంలో హిందువులను సంఘటితం చేశారు. ఫలితంగా ప్రధాని మోదీ అత్యంత శక్తిమంతమైన నేతగా అవతరించారు. మాకు మోదీ ఉన్నారన్న ధీమాలో ఇప్పుడు దేశ ప్రజలు ఉన్నారు. పాకిస్థాన్ గడ్డపై తిష్ఠవేసిన దాదాపు వంద మంది ఉగ్రవాదులను మట్టుబెట్టగలగడం మన దేశం సాధించిన విజయం. గతంలో పాకిస్థాన్‌పై మన దేశం రెండు పర్యాయాలు యుద్ధం చేయవలసి వచ్చింది. ఈ రెండు సందర్భాలలోనూ భారత దేశానిదే పైచేయి అయింది. కానీ ఇప్పుడు ఉన్నంతగా ఆనాడు పరిస్థితులు అనుకూలించలేదు. ఆనాడే పివోకేను ఇస్తేనే సైనికులను వదులుతామని ఇందిర చెప్పి వుంటే సమస్య ఇంతదాకా వచ్చేది కాదు. భారత్‌తో నేరుగా తలపడి నెగ్గే పరిస్థితి లేనందున ఉగ్ర మూకల ద్వారా మన దేశంలో అలజడులు సృష్టించే ప్రయత్నం పాకిస్థాన్ చేస్తోంది. ఈ క్రమంలో పాక్‌లో తిష్ఠ వేసిన ఉగ్రవాదులు మరింత శక్తిమంతులుగా మారారు. పాకిస్థాన్ గూఢచార సంస్థ ఇంటర్ సర్వీస్ ఇంటెలిజెన్స్ ఐఎస్ఐ ద్వారా ఉగ్రవాదులకు శిక్షణ ఇస్తున్నారు. ఫలితంగా పాక్ మిలటరీకి, ఉగ్రవాద

సంస్థలకు మధ్య విడదీయరాని బంధం ఏర్పడింది. తాము శత్రు దేశంగా పరిగణించే భారత్‌ను ఏదో చేయాలన్న దుగ్ధతో పాకిస్థాన్ తన తల కొరివిని తానే పెట్టుకుంటోంది. ఈ క్రమంలో ఇప్పుడు పహల్గామ్ దాడి తరవాత ఇక పాక్ ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చి దూకుడుగా భారత్‌పై దాడికి దిగే ఛాన్స్ తక్కువ. భారత్ అమ్ముల పొది ఏమిటో పాక్‌కు తెలిసి వచ్చింది. మళ్లీ ఇలాంటి ప్రయత్నం చేస్తే పాక్ ముక్కచెక్కలు కాక తప్పదు. అందుకు మోడీ వ్యూహంతోనే ఉంటారు. భారత రక్షణ దళాలు కూడా ఇప్పుడు అదే వ్యూహంతో సిద్దంగా ఉన్నాయి. ఇక్కడ అమెరికాకు తలొగ్గి సిందూర్‌ను నిలిపివేశారన్న విమర్శల నుంచి బయపటడి దేశం మొత్తంగా ఒక్కటే అన్న నినాదంతో ముందుకు సాగాల్సి ఉంది.

## వైయస్సార్ పార్టీ నాయకులు అసత్య ప్రచారాన్ని మానుకోవాలి- క్లస్టర్ ఇంచార్జ్ కాసిం వలి

**నందవరం(ఉదయం న్యూస్)మండలం**

ఎన్టీఆర్ ఆరోగ్య ఆసరా ఆగిపోయిందని, వైకాపా నాయకులు అసత్య ప్రచారాన్ని మానుకోవాలని టిడిపి సీనియర్ నాయకులు, మండల క్లస్టర్ ఇంచార్జ్ కాసిం వలి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 ఏళ్ల క్రితం కేంద్ర ప్రభుత్వము (జెఎస్ వై) జననీ సురక్ష యోజన పథకాన్ని ప్రారంభించడం జరిగిందని, ప్రసవం తర్వాత తల్లికి రూ. 5వేల అందించడం జరుగుతుందన్నారు.గత వైకాపా ప్రభుత్వంలో వైయస్సార్ సురక్ష అని, మళ్లీ కూటం ప్రభుత్వం అధికారం రావడంతో ఎన్టీఆర్ ఆరోగ్య ఆసరా అని పథకాన్ని ప్రారంభించడం జరిగిందని, దీనిలో కూడా ప్రసవమైన తర్వాత ప్రతి మహిళకు 5000 రూపాయలు ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. అప్పుడు చెక్కు రూపంలో అందిస్తే, నేటి కూటమి ప్రభుత్వం డెరెక్ట్ అకౌంట్ ట్రాన్స్ఫర్ (డిబిటి) మహిళల అకౌంట్లకు 5000 రూపాయలు అందిస్తుందన్నారు. ఇది తెలుసుకోకుండా వైకాపా నాయకులు పథకం ఆగిపోయిందని అసత్య



ఆరోపణ చేయడం సిగ్గు చేటన్నారు.
అలాగే ఎమ్మిగనూరులో నూతనంగా ఏర్పాటుచేసిన ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డి గారు 100 పడకల ఆసుపత్రిగా ఏర్పాటు చేయించారని, ప్రతి వ్యాధి సంబంధించిన విభాగానికి ఒక్కొక్క వైద్యుని నియమించాలని, క్రిటికల్ కేర్ సెంటర్ ఏర్పాటు చేయటకు మంత్రి సత్య కుమారును కలవడం జరిగిందన్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చుసిన ప్రభుత్వ ఆసుపత్రిని ఏర్పాటు చేసిన ఘనత సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే బివీ జయ నాగేశ్వర రెడ్డికే దక్కుతుందన్నారు. వైకాపా నాయకులకు గత ఐదేళ్ల వైకాపా ప్రభుత్వంలో ఎక్కడ అభివృద్ధి చేయలేదని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేక ఎక్కడ అభివృద్ధి చేశారని అనడం చాలా సిగ్గుగా ఉందని, ఒకసారి గ్రామాల్లోకి వెళ్లి చూస్తే అభివృద్ధి ఏమో కనపడుతుందని హితావు పలికారు.అలాగే ఎమ్మిగనూరు కర్నూలు హైవేగా మార్చి నిధులు కేటాయించాలని సియం చంద్రబాబును కోరగా, వెంటనే కేంద్రమంత్రి నితిన్ గట్కారితో నిధులు కేటాయించాలని సియం కోరడం జరిగిందన్నారు.
ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు యల్లప్ప, టిడిపి సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి, షరీఫ్, రెహమాన్, సత్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే నది కైరవాడి గ్రామంలోని మాచాపురం ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించారు.
నది, ఎత్తిపోతల పథకానికి ఎత్తులో తేడా ఉండడంతో సరైన సమయానికి సాగునీరు అందించలేకపోతు న్నామని, ఈ సమస్యను ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డి దృష్టికి తీసుకువెళ్లేమని, త్వరలోనే సమస్యను పరిష్కరించి, సాగునీరు అందిస్తామని తెలిపారు.

## ప్రధానికి దైవబలం మెండుగా ఉండాలని ప్రార్థించాః ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**తిరుపతిః ఉత్తేజిత ప్రతినిధి, మే 13**



ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్థాన్ కు గుణపాఠం నేర్పిన సైనికులకు, దేశాన్ని ఏకతాటిపై నిలిపిన ప్రధానమంత్రి నరేంద్ర మోదికి తిరుత్తణి సుబ్రమణ్య స్వామి ఆశీశ్శులు మెండుగా ఉండాలని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. సైనికులకు, దేశ నాయకత్వానికి దైవబలం తోడుగా ఉండాలని షష్ఠ షణ్ముక ఆలయాల్లో పూజలు చేయాలని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశించడంతో తిరుత్తణి సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పూజలు నిర్వహించారు. పూజల అనంతరం మీడియాతో ఎమ్మెల్యే మాట్లాడుతూ పహల్గాంలో 26మంది యాత్రికులను ఉగ్రవాదులు హతమార్చిన తీరు పవన్ కళ్యాణ్ ను కలిచి వేసిందన్నారు. ఆయుధసంపత్తి, సాంకేతిక పరిజ్ఞానం సైనికులకు ఉన్నా దైవబలం ఉండాలనే సంకల్పంతో షష్ఠ షణ్ముక ఆలయాల్లో జనసేన ప్రజాప్రతి నిధులు మంగళవారం పూజలు నిర్వహించి ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. సైనికులతో పాటు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై దైవబలం మెండుగా ఉండాలని తిరుత్తణి సుబ్రమణ్య స్వామిని మొక్కుకున్నట్లు ఆయన చెప్పారు. దేశరక్షణ కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీసుకునే నిర్ణయాలను జనసేన బలపరుస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తాతినేని వెంకటేశ్వర రావు, ఎస్సీ కార్పోరేషన్ డైరక్టర్ యుగంధర్, వన్నెకుల క్షత్రియ కార్పోరేషన్ డైరక్టర్ బాలసుబ్రమణ్యం, కార్పోరేటర్లు నరసింహాచ్చారి, నరేంద్ర, జనసేన కార్పోరేటర్లు ఎస్కె బాబు, సికె రేవతి, దూది కుమారి, పొన్నాల చంద్ర, కుడితి సుబ్రమణ్యం, వరికుంట్ల నారాయణ, తిరుత్తణి వేణుగోపాల్, దూది శివ కుమార్, యాదవ కృష్ణా, సికె రవి, రాజా రెడ్డి, హరిశంకర్, ఆకేపాటి సుభాషిణి, కీర్తన, ఆకుల వనజ, బాబ్జి, కెఎంకె కుమార్, ఆర్కాట్ కృష్ణప్రసాద్, పగడాల మురళీ, రాజేష్ యాదవ్, సుధాకర్, నగరి పిఓసి మెరుపుల మహేష్, లక్ష్మీపతి, మునస్వామి, రాజేష్ ఆచ్చారి పాల్గొన్నారు.

## మే 19 నుండి 27వ తేదీ వరకు కార్వేటినగరం శ్రీ వేణుగోపాలస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు

**- ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం**

**తిరుపతి ,ఉత్తేజిత ప్రతినిధి ,మే 13**



కార్వేటినగరం శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు మే 19 నుండి 27వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయి. మే 18వ తేదీ సాయంత్రం అంకురార్పణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి.
ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం: శ్రీ వేణుగోపాల స్వామివారి బ్రహ్మోత్సవాలు జరుగనున్న నేపథ్యంలో మంగళవారం ఉదయం 7.30 నుండి 11 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా జరిగింది. ఇందులో భాగంగా గర్భాలయం, ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు.ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ సురేష్ కుమార్, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.బ్రహ్మోత్సవాల్లో ఉదయం 7.30 నుండి 9.30 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహన సేవలు జరుగనున్నాయి. జూన్ 28వ తేదీన మధ్యాహ్నం 1.30 నుండి 3.30 గంటల వరకు పుష్పయాగం నిర్వహిస్తారు.

**బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వివరాలు :**

తేదీ19-05-2025ఉదయం %-% ధ్వజారోహణంసాయంత్రం %-% పెద్దశేష వాహనం20-05-2025ఉదయం %-% చిన్నశేష వాహనంసాయంత్రం %-% హంస వాహనం21-05-2025ఉదయం %-% సింహ వాహనంసాయంత్రం %-% ముత్యపుపందిరి వాహనం22-05-2025ఉదయం %-% కల్పవృక్ష వాహనసాయంత్రం %-% ఆర్జితకళ్యాణోత్సవం/ సర్వభూపాల వాహనం23-05-2025ఉదయం %-% మోహినీ అవతారంసాయంత్రం %-% గరుడ వాహనం24-05-2025ఉదయం %-% హనుమంత వాహనంసాయంత్రం %-% గజ వాహనం25-05-2025ఉదయం %-% సూర్యప్రభ వాహనంసాయంత్రం %-% చంద్రప్రభ వాహనం26-05-2025ఉదయం %-% రథోత్సవంసాయంత్రం %-% అశ్వవాహనం27-05-2025ఉదయం %-% చక్రస్నానంసాయంత్రం %-% ధ్వజావరోహణం బ్రహ్మోత్సవాల్లో జూన్ 22వ తేదీ సాయంత్రం 5 నుండి 6.30 గంటల వరకు స్వామివారి కల్యాణోత్సవం వైభవంగా జరుగనుంది. రూ.750/- చెల్లించి గృహస్తులు కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, ఒక లడ్డూ, ఒక అప్పం బహుమానంగా అందజేస్తారు.ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజూ ఆధ్యాత్మిక, భక్తి సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, కోలాటాలు నిర్వహించనున్నారు.

## విద్యుత్ ఆడిషన్ లోడ్ సరఫరా చేయండి



- ఎలక్ట్రికల్ డీఈ కోరిన శాతనకోట సర్పంచ్
- ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని వినతి
- 18 నుంచి 20 వరకు సుంకులమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి మే 13 -:**

మండల పరిధిలోని శాతనకోట గ్రామంలో 15వ తేదీ నుంచి 20వ తేదీ వరకు సుంకులమ్మ విగ్రహ ప్రతిష్ట సందర్భంగా విద్యుత్ సరఫరా అదనంగా కేటాయించాలని మంగళవారం గ్రామ సర్పంచ్ ఏ. జనార్దన్ గౌడ్ ఎలక్ట్రికల్ డీఈ శ్రీనివాసులు మరియు ఏఈ రాములు నాయక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈనెల 18 ,19, 20 తేదీలలో సుంకులమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా జరుగుతుందని అందులో భాగంగానే గ్రామంలో విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చూడాలని 12 గంటల విద్యుత్ తో పాటు అడిషనల్ లోడ్ మరియు అదనంగా నాలుగు గంటలకు కేటాయించాలని అన్నారు. విద్యుత్ విషయంలో సమస్య తలెత్తకుండా ముగ్గురు లైన్ మెన్ లను కేటాయించాలని తెలిపారు. అంతేగాక సుంకులమ్మ విగ్రహ ప్రతిష్టకు వచ్చే భక్తాదులకు, ప్రయాణికులు మరియు ప్రజలకు సౌకర్యార్థం ఆర్టీసీ డిపో నుండి బస్సు నడపాలని డిపో మేనేజర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు.

## శ్రీ సుంకులమ్మ పరమేశ్వరిని దర్శించుకున్న మాండ్ర..!



**పరమేశ్వరి ఆశీస్సులు ప్రజలకు ఉండాలి**
**పగిడ్యాల టిడిపి కన్వీనర్ పలుచాని మహేశ్వరరెడ్డి**

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి మే 13 -**

: శ్రీ సుంకుల పరమేశ్వరి అమ్మ ఆశీస్సులు రానున్న నైరుతి దృశ్యా వర్షాలు సమృద్ధిగా కురవాలని పంటలు బాగా పండి నందికొట్కూరు నియోజవర్గ ప్రజలను చల్లగా చూడాలని నందికొట్కూరు టిడిపి సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి,పగిడ్యాల టిడిపి కన్వీనర్ పలుచాని మహేశ్వరరెడ్డి కోరుకున్నట్లు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని సంకిరేణి పల్లె గ్రామంలో శ్రీ సుంకులమ్మ పరమేశ్వరి అమ్మవారి మూడో సంవత్సర ప్రతిష్ట కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు పూలమాల వేసి అమ్మవారికి జ్ఞాపిక అందజేశారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ శ్రీనివాస రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, ఒగిలి శ్రీనివాసులు, ఎల్లయ్య, శ్రీనివాసులు, మూర్తుజావాలి, విజయ్ కుమార్, శాతన్ బాబు, హనుమంతు, ఎల్లస్వామి, లక్ష్మన్న, నరసింహ, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# హరీష్ రావు, కవితలను సాగనంపే యత్నం

**ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సంచలన వ్యాఖ్యలు**



హైదరాబాద్:ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పదేళ్ల బీఆర్ఎస్ పాపాలపైన మాట్లాడినందుకు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ధన్యవాదాలు తెలిపారు. భౌగోళిక తెలంగాణ మాత్రమే వచ్చిందని.. సామాజిక తెలంగాణ రాలేదని ఎమ్మెల్సీ కవిత మాట్లాడారని చెప్పారు. బీఆర్ఎస్ మూడు ముక్కలు, నాలుగు చెక్కలుగా మారబోతుందని ఎద్దేవా చేశారు. పదేళ్లలో కవిత పదవులు అనుభవించి వేల కోట్లు-దండుకుని.. ఆ రోజు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పాపాలపై కవిత ఇప్పుడు మాట్లాడుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. బీఆర్ఎస్‌లో మూడు ముక్కలాట నడుస్తోందని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య విమర్శించారు. మాజీ మంత్రి హరీశ్‌రావు, కవితలను బీఆర్ఎస్ నుంచి బయటకు పంపించాలని కేటీఆర్ చూస్తున్నారని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఆరోపణలు చేశారు. పార్టీ నుంచి బయటకు పంపించే ప్రయత్నాలు జరుగుతున్నందు వల్లనే రైతుబంధు, సామాజిక తెలంగాణ విషయాలను కవిత మాట్లాడుతోందని చెప్పారు. గతంలో విజయశాంతి, ఆలే నరేంద్రలను బీఆర్ఎస్ నుంచి బయటకు పంపించినట్లే కవితను కూడా బయటకు పంపుతారని ఆరోపించారు. తెలంగాణ ప్రజల కోసం కవిత జైలుకు పోలేదని... లిక్కర్ స్కాం చేసి జైలుకు వెళ్లిందని విమర్శించారు. కేసీఆర్ చేసిన అప్పులు, కేటీ-ఆర్ చేసిన తప్పులను కవిత బయట పెట్టాలని డిమాండ్ చేశారు. పార్టీలో విలువ, గౌరవం లేకపోవడంతోనే కవిత మాట్లాడుతోందని అన్నారు. కరివేపాకులా కవితను బీఆర్ఎస్‌లో చూస్తున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజలు అరిగోస పడినప్పుడు కవిత మాట్లాడితే బాగుండేదని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య తెలిపారు.

# ఉప్పల్‌లో భారీగా డ్రగ్స్ దందా

**106 కిలోల గంజాయి సీజ్**



**హైదరాబాద్:** హైదరాబాద్ అడ్డాగా మరోసారి భారీ డ్రగ్స్ దందా వెలుగులోకి వచ్చింది. తాజాగా ఉప్పల్‌లో భారీగా డ్రగ్స్ పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను సోమవారం మీడియాకు ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి వెల్లడించారు. ఉప్పల్‌లో 106 కిలోల గంజాయి సీజ్ చేసుకున్నామని ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి తెలిపారు. ఉప్పల్ హెచ్‌సీఎల్ ప్రాంతంలో ఒక గోదాంలో నిందితులు గంజాయి నిల్వ చేశారని చెప్పారు. పక్కా సమాచారంతో గంజాయి సీజ్ చేశామని.. ఇద్దరు నిందితులను అరెస్టు చేశామని ఖురేషి తెలిపారు. 106 కేజీల గంజాయిని 56 ప్యాకెట్‌లలో నిందితులు ప్యాక్ చేశారని అన్నారు. పట్టు-బడ్డ గంజాయి విలువ సుమారు రూ.53 లక్షలు ఉంటు-ందని తెలిపారు. ఒక్కో ప్యాకెట్‌లో రెండు కేజీల గంజాయిని నింపారని చెప్పారు. ఈ కేసులో కట్ల వివేక్ రెడ్డి, మధు కిరణ్‌లను అరెస్టు చేశామని అన్నారు. వివేక్‌రెడ్డి ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేశారని ఖురేషి చెప్పారు. ఈ ఇద్దరు ఇచ్చిన సమాచారం మేరకు మల్కాన్‌గిరి ప్రాంతానికి చెందిన రాంబాబును ప్రధాన నిందితుడిగా గుర్తించామని తెలిపారు. రాంబాబు పరారీలో ఉన్నాడని.. అతని కోసం గాలిస్తున్నామని చెప్పారు. రాంబాబు మల్కాన్‌గిరి నుంచి నిందితులకు గంజాయి పంపుతారని తెలిపారు. కట్ల వివేక్‌రెడ్డి, మధు కిరణ్ ఈ గంజాయిని హైదరాబాద్‌తో పాటు- ఇతర ప్రాంతాలకు చేర వేస్తారని చెప్పుకొచ్చారు. తాను పంపిన గంజాయి స్టాక్‌ను క్లియర్ చేసినందుకుగాను రాంబాబు ఇద్దరు నిందితులకు రూ.50 వేలు ఇస్తాడని ఖురేషి తెలిపారు. రాంబాబును ఇంకా అదుపులోకి తీసుకోలేదని.. ఆయనను విచారించిన తర్వాత కీలక సమాచారం వెలుగులోకి వస్తుందని ఎ-కై-÷-సజ్ జాయింట్ కమిషనర్ ఖురేషి తెలిపారు. వివేక్‌పై ఆల్రెడీ రెండు కేసులు ఉన్నాయని..

రాంబాబుపై భద్రాచలంలో రెండు కేసులు ఉన్నాయని వివరించారు. మల్కాన్‌గిరి అటవి ప్రాంతంలో గంజాయిని ప్రత్యేకంగా ప్యాక్ చేస్తారని తెలిపారు. మల్కాన్‌గిరి నుంచి హైదరాబాద్‌కు వివిధ మార్గాల్లో గంజాయిని తీసుకువచ్చి విక్రయిస్తున్నారని వెల్లడించారు.

# తెలంగాణలో పెట్టుబడుల వెల్లువ

**ఏడాదిన్నరలో 3లక్షల కోట్ల పెట్టుబుడుల**

**లక్ష వరకు ఉద్యోగావకాశాల కల్పన**

**ఐటి కంపెనీ ప్రారంభోత్సవంతో సిఎం రేవంత్**



హైరాబాద్: తాము అధికారం చేపట్టిన తరవాత తెలంగాణకు 3లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అలాగే ఐటి తదితరరంగాల్లో లక్ష ఉద్యోగాల కల్పనకు అవకాశాలు కల్పించామన్నారు. సాఫ్ట్‌వేర్, లైఫ్‌సైన్సెస్ రంగాల్లో హైదరాబాద్ జీసీసీ హబ్‌గా మారిందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని నానక్‌రామ్‌గూడలో సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థను ముఖ్యమంత్రి రేవంత్ ప్రారంభించి మాట్లాడారు. ఏఐడేటా సెంటర్లు, తయారీ రంగాలకు హైదరాబాద్ కేంద్రంగా మారిందన్నారు. కొత్తగా రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు, లక్షకు పైగా ఉద్యోగాలు సృష్టించినట్లు చెప్పారు. మరిన్ని ప్రపంచ స్థాయి కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోందని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన, సంక్షేమం సమతుల్యంగా సాగుతున్నాయని వివరించారు. ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగడంలో అందరి సహకారం కోరుతున్నామన్నారు. ఈ సందర్భంగా సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థ యాజమాన్యం, ఉద్యోగులు అందరికీ శుభాభినందనలు తెలిపారు. సొనాటా సాఫ్ట్‌వేర్ అత్యాధునిక పర్యావరణ వ్యవస్థలను రూపొందించడం గర్వకారణమన్నారు. మైక్రోసాఫ్ట్, కాగ్నిజెంట్, టెక్, ఇన్ఫోసిస్, విప్రో వంటి ఐటీ- దిగ్గజాలు తమ క్యాంపస్‌లను విస్తరిస్తున్నాయని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమం కోసం పనిచేస్తూనే.... పరిశ్రమలకు మద్దతు ఇస్తూ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తోందన్నారు. డిసెంబర్ 2023 నుంచి ఇప్పటి వరకు రాష్ట్రానికి కొత్తగా రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులు, 1 లక్షకు పైగా ఉద్యోగాలు సృష్టించామని 2025లో దావోస్‌లో తెలంగాణ రూ. 1.78 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టి నంబర్ 1 రాష్ట్రంగా నిలిచిందని చెప్పారు. దేశీయంగా, అంతర్జాతీయంగా పెట్టు-బడుల ఆకర్షణలో అగ్రస్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్,బిజెపిలు రెండూ ఒక్కటే

**ఒకరి స్క్రిప్టు మరొకరు చదువుతారు**

**వారికి ప్రజల పట్ల చిత్తశుద్ది లేదు**

**మంత్రి పొంగులేటి ఘాటు విమర్శలు**



ఖమ్మం: బిజెపి, బిఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని, లోపాయకారిగా వారి వ్యవహారాలు ఉంటాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఒకరి స్క్రిప్టును మరొకరు చదువుతారని అన్నారు. జిల్లా అభివృద్ధిలో తాము చేపట్టిన కార్యక్రమాల గురించి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రస్తావిస్తూ, బీజేపీ-బీఆర్ఎస్ పార్టీలపై తీవ్రమైన విమర్శలు చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని అన్నారు. ఒకరు స్క్రిప్ట్ రాస్తే మరొకరు మాట్లాడతారని ఆయన ఆరోపించారు. ప్రతిపక్ష పాత్ర పోషించడంలో తప్పులేదు. కానీ విమర్శలు చేస్తే వాటికి నిజాయితీ ఉండాలి. ప్రజలు అన్నం తినలేదన్నట్టు- బిల్డప్ ఇవ్వడం తప్ప మరొకటి కాదని స్పష్టం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన మంత్రి.. సీతారామ ప్రాజెక్టుకు కరెంట్ కూడా ఇవ్వలేని స్థితిలో ఉండే ప్రభుత్వం ప్రజల అవసరాలపై ఎంత చిత్తశుద్ధితో పని చేసిందో చెప్పకనే చెప్పిందని అన్నారు. భూమికి బదులుగా భూమి ఇవ్వాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని, కానీ తాత్కాలికంగా నగదు రూపంలో సాయం అందిస్తున్నామన్నారు మంత్రి పొంగులేటి. రెండు మూడు రోజుల్లో అందరికీ సాయం అందుతుంది. స్థలాలు పోతున్న వారికి పరిహారం ఇచ్చేలా ఏర్పాట్లు- చేస్తున్నామని తెలిపారు. ఆర్థిక పరిస్థితి బలహీనంగానే ఉన్నా, సుమారు రూ.680 కోట్లతో 16-17 కిలోమీటర్ల రి-టైనింగ్ వాల్ నిర్మిస్తున్నామని ఆయన వెల్లడించారు. ఇప్పటికే 9 కిలోమీటర్ల పనులు మొదలయ్యాయి. రెండు పక్కల డ్రెయిన్, బీటీ- రోడ్ కూడా నిర్మిస్తున్నారు అని అన్నారు. గత ఆగస్టులో మున్నేరు వాగు పరివాహక ప్రాంతాల్లో వేలాది కుటు-ంబాలు వరదల్లో ఇబ్బంది పడ్డాయని, సీఎం రేవంత్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, నేను, భట్టి విక్రమార్క కలిసి ఐదు ఆరు రోజులు అక్కడే పర్యవేక్షించా మన్నారు. ఈ ప్రభుత్వం, గత ప్రభుత్వాలాగా జీవో ఇవ్వడంలో కాదు.. పనులు మొదలు పెట్టడంలో నిబద్ధత చూపుతోంది అన్నారు. ఇల్లు కోల్పోయిన పేదలకు స్థలాలు, ఇళ్లు అందిస్తాం. ఇరిగేషన్ భూములు ఉన్నవారు వాటిని ఇవ్వాలి. ప్రభుత్వంలో ఉద్యోగులు కూడా మా కుటుంబ సభ్యులేనని అన్నారు. సమస్యలను ఒప్పుకోకుండా ఎదుర్కోవడం సరైన పద్ధతి కాదు అని వ్యాఖ్యానించారు.

# ద్రోణి ప్రభావంతో తెలంగాణలో వానలు



**హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి**

హైదరాబాద్: ద్రోణి ప్రభావంతో తెలంగాణలో నాలుగు రోజులు వానలు పడుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉరుములు, మెరుపులు, భారీ ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, యాదాద్రి భువనగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగులు వీస్తాయని.. పిడుగులతో కూడిన వానపడే అవకాశం ఉందంటూ ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది వాతావరణశాఖ.

అలాగే నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో అక్కడక్కడ వానలు కురుస్తాయని తెలిపింది. ఇక బుధ, గురువారాల్లో పలు జిల్లాల్లో 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో భారీ ఈదురుగాలులు వీస్తాయని ఐఎండీ హైదరాబాద్ హెచ్చరించింది. ఉత్తర తెలంగాణ జిల్లాలతో పాటు- హైదరాబాద్, వికారాబాద్, మెదక్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడుతాయని చెప్పింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. అలాగే, పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదవుతుందని హెచ్చరించింది.

# చర్చలకు ముందురోజు ప్రశాంతత

**ఆదివారం నుంచి సోమవారం వరకు నిశ్శబ్దం**

**వెనక్కి తగ్గిన పాక్..సరిహద్దుల్లో ఆగన కాల్పుల మోత**

న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్ తర్వాత పెరిగిన ఉద్రిక్తతలు ప్రస్తుతం తగ్గుముఖం పడుతున్నాయి. భారత్-పాకిస్తాన్ కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యంలో.. సోమవారం ఇరుదేశాల డీజీఎంవో స్థాయిలో మధ్య చర్చలు జరుగనున్న క్రమంలో పాక్ దారికి వచ్చినట్లే కనిపిస్తోంది. శనివారం రాత్ర మరోమారుకాల్పులకు తెగబడడంతో భారత్ ఆపరేషన్ సింధూర్ ముగియలేదని, గట్టిగా బదులిచ్చింది. ఈక్రమంలో ప్రస్తుతంలో సరిహద్దు పరిస్థితిపై సైన్యం ప్రకటన చేసింది. జమ్మూ కశ్మీర్‌లో రాత్రి కాల్పులు జరుగలేదని పేర్కొంది. అంతర్జాతీయ సరిహద్దు, ఇతర ప్రాంతాల్లో రాత్రి సమయాల్లో ప్రశాంతంగా ఉన్నట్లు వెల్లడించింది. ఆదివారం రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకోలేదని సైన్యం పేర్కొంది. ఇటీవల రోజుల్లో తొలిసారిగా రాత్రి వేళ ప్రశాంతమైన

వాతావరణం కనిపించిందని చెప్పింది. ఇదిలా ఉండగా.. సోమవారం ఇరుదేశాల జీడీఎంవోలు హాట్‌లైన్‌లో కాల్పుల విరమణ కొనసాగింపు, ఉద్రిక్తతల తగ్గింపుపై చర్చించే అవకాశం ఉండడంతో పాక్ కాల్పులకు తెగబడకుండా సంయమనం పాటించింది. ఈ నెల 10న ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ అవగాహన జరిగిన విషయం తెలిసిందే. అవగాహన ఉల్లంఘనలపై పాక్ డీజీఎంవోకు హాట్‌లైన్‌లో భారత్ సందేశం పంపింది. కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘిస్తే తగిన రీతిలో జవాబిస్తామని హెచ్చరించింది. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది చనిపోయిన విషయం తెలిసిందే. ఆ తర్వాత భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. ఉగ్రదాడికి పాకిస్తాన్‌లో ఉగ్రమూకలే కారణమని భారత్ గుర్తించింది. ఈ క్రమంలో మే 7న భారత్ ఆపరేషన్ సిందూర్ ప్రారంభించింది. పాక్, పీవోకేఈలోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఆ తర్వాత భారత్‌ను లక్ష్యంగా చేసుకొని పాకిస్తాన్ డ్రోన్లు, మిస్సైల్స్‌తో విరుచుకుపడింది. దాంతో భారత సైన్యం దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఎలాంటి షరతులు లేకుండా చర్చలు జరగాలని ఒప్పందంలో భారతదేశం స్పష్టంగా చెప్పింది. కాల్పుల విరమణ ప్రాధాన్యతగా అంగీకారాన్ని పాకిస్తాన్ తెలిపింది. ముందస్తు, తదుపరి షరతులు లేకుండానే చర్చలు జరగాలని భారతదేశం పేర్కొంది. ఇప్పటికే శనివారం 3.35గంటల కు భారత్ డీజీఎంఓతో హాట్‌లైన్‌లో పాకిస్తాన్ డీజీఎంఓ మాట్లాడారు. కాల్పుల విరమణ అంశాన్ని ప్రతిపాదించి.. వెంటనే అమలు చేయాలని పాకిస్తాన్ కోరింది. 48 గంటల పాటు కాల్పుల విరమణ అమలు తర్వాత చర్చలకు పాకిస్తాన్ అంగీకరించింది. శనివారం సాయంత్రం 5గంటల నుంచి కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిందని భారతదేశం

తరపున విదేశాంగ శాఖ కార్యదర్శి మిశ్రీ ప్రకటించారు. ఈ ప్రకటన అనంతరం భారతదేశం సరిహద్దు వెంట కొన్ని ప్రాంతాల్లో పాకిస్తాన్ సైన్యం నియమాన్ని ఉల్లంఘించి కాల్పులు జరిపారు. ఈ విషయంపై శనివారం రాత్రే పాకిస్తాన్‌పై భారత్ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఈ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే చూస్తూ ఊరుకోమని, తమ సైన్యం తగిన రీతిలో సమాధానం చెబుతోందని భారత విదేశాంగ శాఖ కార్యదర్శి తీవ్రంగా హెచ్చరించింది.

ఉగ్రవాదులను అంతం చేయడమే లక్ష్యంగా పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టినట్టు- భారత సైన్యం ప్రకటించింది. తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను గుర్తించి మే 7న దాడులు జరిపామని, 100 మందికి ఉగ్రవాదులను మట్టుబెట్టామని తెలిపింది. పహల్గాంలో 26 మంది అమాయక టూరిస్టులను ఉగ్రవాదులు పొట్టనపెట్టు-కున్నారని వెల్లడించింది. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి త్రివిధ దళాల అధికారులు ఆదివారం నాడు మీడియా సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్, ఎయిర్ మార్షల్ అవదేష్ కుమార్ భార్తి, వైస్ అడ్మిరల్ ఏఎన్ ప్రమోద్, మేజర్ జనరల్ సందీప్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. పాకిస్థాన్ మొదటిరోజు డ్రోన్ దాడులపై విరుచకపడటంతో దాదాపు అన్నింటిని ఇండియన్ ఎయిర్ డిఫెన్స్ అడ్డుకుని కూల్చేసిందని, భారత్ జరిపిన కౌంటర్ అటాక్‌లో లాహోర్‌లోని రాడార్ ఇన్‌స్టలేషన్ ధ్వంసమైందని లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ తెలిపారు. పాక్ భూతల దాడులను అడ్డుకునేందుకు పలు చర్యలు తీసుకున్నామన్నారు. లైన్ ఆఫ్ కంట్రోల్ వెంబడి భారత బలగాలు జరిపిన ఎదురు కాల్పుల్లో 35 నుంచి 40 మంది పాక్ జవాన్ల హతమైనట్టు- చెప్పారు. ఉగ్రవాద స్థావరాలపై భారత్ దాడులతో పాక్ వణికిపోయిం దన్నారు. అయితే పౌరులే లక్ష్యంగా మనపై పాక్ దాడులు జరిపి తగిన మూల్యం చెల్లించుకుందని చెప్పారు. ఐఏఎఫ్ ఇన్‌స్టలేషన్లను పాక్ టార్గెట్‌గా చేసుకుని దాడులు జరిపినట్టు- మార్షల్ అవదేశ్ కుమార్ చెప్పారు. అయితే వాటిని మధ్యలోనే అడ్డుకోవడంతో భూతలంపై ఎలాంటి నష్టం జరగలేదన్నారు. వెస్టర్న్ ఫ్రంట్ వెంబడి ఎయిర్ బేస్‌లు, కమాడ్ సెంటర్లపై దాడులను పూర్తి సమన్వయంతో తిప్పికొట్టామని, ఎలాంటి దాడులనైనా తీవ్రంగా ప్రతిఘటిస్తామనే స్పష్టమైన సందేశాన్ని ఇచ్చామని మార్షల్ భార్తి చెప్పారు.

# నేడు పాలిసెట్ ప్రవేశ పరీక్ష

**నిముషం ఆలస్యం అయినా అనుమతి లేదు**



హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఇంజనీరింగ్, వ్యవసాయ, ఉద్యానవన, వెటర్నరీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు మంగళవారం పాలిసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఈ పరీక్ష కోసం రాష్ట్రవ్యాప్తంగా 276 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కన్వీనర్ తెలిపారు. పాలిసెట్ -2025కు రాష్ట్రవ్యాప్తంగా 1,06,716 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్లు- పేర్కొన్నారు. మంగళవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పాలిసెట్ పరీక్ష జరుగుతుందని, విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి ఒక గంట ముందుగానే అంటే ఉదయం 10 గంటలకే అనుమతిస్తామని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.

పరీక్ష ప్రారంభం అయిన తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా విద్యార్థులను పరీక్షా కేంద్రంల్లోకి అనుమతించమని స్పష్టం చేశారు. పాలిసెట్‌కు హాజరయ్యే విద్యార్థులలో హాల్ టికెట్‌పై ఫోటో ప్రింట్ కానివారు ఒక పాస్‌పోర్టు సైజు ఫోటో, ఏదైనా గుర్తింపు కార్డు తీసుకురావాలని తెలిపారు. విద్యార్థులు తమ వెంట పెన్సిల్, ఏరైజర్, బ్లూ లేదా బ్లాక్ బాల్ పెన్ తప్పక తీసుకొని రావాలని సూచించారు. పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్ కానీ, ఏ ఇతర ఎలక్ట్రానిక్స్ వస్తువులు కానీ అనుమతించబడవని పేర్కొన్నారు. ఇంజనీరింగ్ డిప్లొమా చేయాలనుకునే వారు గణితం 60 మార్కులు, భౌతిక శాస్త్రం 30 మార్కులు,

రసాయన శాస్త్రం 30 మార్కులకు పరీక్ష రాయవలసి ఉంటుందని, వ్యవసాయం, ఉద్యానవన, వెటర్నరీ డిప్లొమా చేయాలనుకునే వారు అదనంగా జీవశాస్త్రంలో మరో 30 మార్కులకు పరీక్ష రాయవలసి ఉంటు-ందని తెలిపారు. ఆన్సర్ షీట్ లోని రెండు వైపుల వివరాలను పూర్తి చేసి సంతకం చేయవలసి ఉంటుంది. ఇక పరీక్ష కేంద్రాన్ని గుర్తించడానికి విద్యార్థులు ఈ సూచనలను అనుసరించాలి. అందులో మొదటగా ఆండ్రాయిడ్ స్మార్ట్ ఫోన్ల ద్వారా గూగుల్ ప్లే స్టోర్ నుండి యాప్ ను డౌన్లోడ్ అండ్ ఇన్‌స్టాల్ చేసి, పరీక్షా కేంద్రం లోకేషన్, సెంటర్ తెలుసుకోవచ్చని అన్నారు.

# యువకుడిని హత్య చేసిన గంజాయి ముఠా

**హైదరాబాద్:** సనగరంలో గంజాయి ఓ ముఠా రెచ్చిపోయింది. నగరంలోని కెపిహెచ్‌బి పరిధి సర్దార్‌పటేల్ నగర్‌లో ఓ యువకుడిపై దాడి చేసి దారుణంగా హత్య చేశారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సర్దార్ పటేల్ నగర్‌లోని ఒక పార్కులో అర్థరాత్రి గంజాయి సేవిస్తూ అల్లరి చేస్తున్న గంజాయి గ్యాంగ్‌ను పక్కనే ఓ అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్ వెంకటరమణ ఇబ్బందులకు గురిచేయొద్దని సూచించాడు. అయితే గంజాయి మత్తులో ఉన్న ముఠా ఆగ్రహంతో వెంకటరమణపై దాడి చేశారు. ఇనుప రాడ్డుతో గుండెల్లో పొడిచి దారుణంగా హత్య చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్ట్ మార్టం కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు. కుటు-ంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## జూన్ నెలాఖరుకు ఎంసెట్ కౌన్సిలింగ్

హైదరాబాద్: రాష్ట్రంలో ఎప్‌సెట్ కౌన్సెలింగ్ జూన్ నెలాఖరు లేదా జులై మొదటి వారంలో ప్రారంభమయ్యే అవకాశం ఉందని విద్యాశాఖ వర్గాలు చెబుతున్నాయి. జూన్ 2న జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు వెల్లడవుతాయి. ఆ వెంటనే ఐఐటీ-లతోపాటు- ఎన్ఐటీ-లు, ట్రిపుల్ఐటీ-ల్లో సీట్ల భర్తీకి జోసా కౌన్సెలింగ్ మొదలవుతుంది. కనీసం నాలుగు విడతల జోసా కౌన్సెలింగ్ ముగిసిన తర్వాతే ఎప్‌సెట్ కౌన్సెలింగ్ ప్రారంభించాల్సి ఉంటు-ంది. లేనిపక్షంలో ఇక్కడ చేరిన వారందరూ మళ్లీ జోసా కౌన్సెలింగ్‌లోకి వెళ్లిపోతారు. ఈక్రమంలో జూన్ నెలాఖరులో లేదా జులై మొదటి వారంలో ఎప్‌సెట్ కౌన్సెలింగ్ ప్రారంభించి... ఆగస్టు మొదటి వారంలో ఇంజినీరింగ్ తరగతులను ప్రారంభించనున్నారు.

ప్రముఖ కళాశాలల్లో యాజమాన్య కోటా సీట్లపై గత నెల రోజుల నుంచే విద్యార్థుల తల్లిదండ్రులు ఆరా తీస్తున్నారు. ప్రస్తుతం ఎప్‌సెట్ ఫలితాలు వెల్లడి కావడంతో... తమ ర్యాంకుకు తాము కోరుకున్న కళాశాలల్లో కన్వీనర్ కోటా సీటు- రాదని భావించేవారు... యాజమాన్య కోటా సీట్ల కోసం పోటీ- పడే అవకాశం ఉందని తెలుస్తోంది.

# నకిలీ మద్యంతో రాష్ట్రంలో పెరిగిన జబ్బులు

**కాలేయ, కిడ్నీ వ్యాధులు గుర్తింపు**

**నకిలీ మద్యం తయారీకి జగన్ అనుమతి**

**నర్సుల దినోత్సవంలో మంత్రి సత్యాకుమార్ యాదవ్**



విజయవాడ: మద్యం కుంభకోణం ద్వారా ప్రపంచం విస్తుపోయేలా వైకాపా నేతలు అవినీతికి పాల్పడ్డారని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆరోపించారు. ముఖ్యమంత్రే స్వయంగా డిస్టిలరీలు పెట్టడం, సొంత బ్రాండ్లు తయారు చేయించడం లాంటి విడ్డూరం ప్రపంచంలో ఎక్కడా చూడలేదన్నారు. మద్యం కుంభకోణంలో రూ.వేల కోట్ల అవినీతి జరిగిందని చెప్పారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన సదస్సులో సత్యకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత వైకాపా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. 2014-19 మధ్య కాలంలో 49 వేల కిడ్నీ కేసులు నమోదైతే... 2019-2024 మధ్య 91 వేలకు పెరిగాయన్నారు. కాలేయ సమస్యలకు సంబంధించిన కేసులు సైతం భారీగా పెరిగినట్లు సత్యకుమార్ తెలిపారు. న్యూరో సంబంధిత కేసులు 380 నుంచి 7,800కి పెరిగినట్లు- చెప్పారు. గత ప్రభుత్వ నేతలు నాణ్యతలేని మద్యం తయారు చేయించి లక్షల మంది ప్రాణాలతో చెలగాటమాడారని విమర్శించారు. ఇది క్షమించరాని నేరమని, బాధ్యులను కఠినంగా శిక్షించాల్సిన అవసరముందన్నారు.

వైసీపీ హయాంలో లిక్కర్‌లో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆరోపించారు. ప్రభుత్వాధినేతగా ఉన్న వ్యక్తి.. గత హయాంలో సొంతంగా డిస్టిలరీలు పెట్టడం బాధాకరమని చెప్పారు. కల్తీ మద్యంతో కిడ్నీ, కాలేయ సంబంధిత వ్యాధులు పెరిగిపోయాయని అన్నారు. లిక్కర్ స్కాం అనేది క్షమించరాని నేరమని చెప్పారు. ఏపీలో మెడికల్ కాలేజీల సంఖ్య పెరుగుతోందని తెలిపారు. రాబోయే ఐదు సంవత్సరాల్లో ఇంకా కాలేజీలు, సీట్లు- పెరుగుతాయని చెప్పారు. విద్యార్థుల సమస్యలను ఎన్ఎంసీ దృష్టికి తీసుకెళ్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతి సందర్భంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం జరుపుకుంటున్నామని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. మొట్టమొదటిసారిగా నర్సులకు ఐదు విభాగాల్లో అవార్డులు ఇచ్చామని చెప్పారు. ప్రతీఏడాది 34 వేల మంది నర్సులు చదువుకుని బయటకు వస్తున్నారని తెలిపారు. ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌తో ఎంఓయూ చేసుకుని 8 విదేశీ భాషలను నేర్పిస్తామని అన్నారు. పుట్టగొడుగుల్లా పుట్టు-కువస్తున్న 135 నర్సింగ్ కాలేజీలను గుర్తించామని తెలిపారు.

# రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెంచం




**జగన్ హయాంలో విద్యుత్ శాఖ దుర్వినియోగం**

**విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

అమరావతి:రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెంచలేదని, పెంచబోమని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. కొందరు యాక్సిస్ గ్రూప్ ఫీల్డ్ ఎనర్జీ మీద దుష్ప్రచారం చేశారని, పదే పదే ప్రభుత్వం మీద బురద చల్లే పనులు చేస్తున్నారని మండిపడ్డారు. మాజీ సీఎం వైఎస్ జగన్ తప్పులు శుభ్రం చేయటానికే తమకు -టైం సరిపోతుందని, విద్యుత్ శాఖను ఆయన దుర్వినియోగం చేశారన్నారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రాయలసీమ, ప్రకాశం జిల్లా ప్రాంతాల్లో రెనేబుల్ ఎనర్జీకి పెద్దపీట వేశాం అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పుకొచ్చారు. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ... 'విద్యుత్ చార్జీలు పెంచలేదు, పెంచబోము. కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబు నాయుడు కట్టు-బడి ఉన్నాం. యాక్సిస్ గ్రూప్ ఫీల్డ్ ఎనర్జీ మీద దుష్ప్రచారం చేశారు. పదే పదే ప్రభుత్వం మీద బురద చల్లే పనులు చేస్తున్నారు. వైఎస్ జగన్ తప్పులు శుభ్రం చేయటానికే మాకు టైం సరిపోతుంది.

విద్యుత్ శాఖను జగన్ దుర్వినియోగం చేశారు. యాక్సిస్ ఎనర్జీకి 5.12 రూపాయలకు పీపీ చేశారు. మేం ఆ నిర్ణయాన్ని వెనక్కు తీసుకుని 4.60 రూపాయలకు పీక్ అవర్స్ లో కూడా విద్యుత్ సరఫరా చేసేలా ఒప్పందం చేశాం. జగన్ ప్రభుత్వం విద్యుత్ శాఖను తమ ఆదాయ వనరుగా మార్చుకుంది. మేం ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు కృషి చేస్తున్నాం. రాయలసీమ, ప్రకాశం జిల్లా ప్రాంతాల్లో రెనేబుల్ ఎనర్జీకి పెద్దపీట వేశాం. రెనేబుల్ ఎనర్జీలో దేశంలో రాయలసీమ ప్రాంతం అనుకూలం. తప్పుచేసిన వారికి రెడ్ బుక్ వర్తిస్తుంది. అవసరం లేకుండా ఈ ప్రభుత్వం వారిని ఇబ్బంది పెట్టదు. గతంలో తప్పులు చేసి, అవసరం లేని పనులు చేశారో వారికే రెడ్ బుక్ వర్తిస్తుంది' అని హెచ్చరించారు.

# విపత్తు సమయంలో సమయస్ఫూర్తి ముఖ్యం

**భయపడకుండా ప్రజల ప్రాణాలు కాపాడాలి**

**బమాక్ డ్రిల్ నిర్వహణలో అధికారులకు అవగాహన**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ:** ఎలాంటి విపత్తు సంభవించినా భయాందోళనలకు గురికాకుండా.. సమయ స్ఫూర్తితో వ్యవహరించి సరైన నిర్ణయాలు తీసుకొని తమను తాము రక్షించుకుంటూ ఇతరులకు ఆపన్నహస్తం అందించడం ముఖ్యమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు... ఈ నేపథ్యంలో అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలనే దానిపై ప్రజలతో పాటు అధికారులకు అవగాహన కల్పించేందుకు సమన్వయ శాఖల భాగస్వామ్యంతో మాక్ డ్రిల్ నిర్వహించినట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. సోమవారం విపత్తు స్పందన, అగ్ని మాపక సేవల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో మాక్ డ్రిల్ నిర్వహించారు. కలెక్టర్ ఛాంబర్‌కు ఎదురుగా అగ్ని ప్రమాదం సంభవించింది మొదలు నిచ్చెన ఆసరాగా భవనంపైకి విపత్తు స్పందన సిబ్బంది చేరుకొని ప్రమాదంలో చిక్కుకున్న వారిని కిందకు తీసుకొచ్చి, తక్షణ వైద్య సహాయం అందించేందుకు 108 వాహనాల ద్వారా ఆసుపత్రికి తరలించడం, అగ్నిమాపక వాహనం ద్వారా నీటితో మంటలను ఆపడం వరకు మాక్ డ్రిల్ చేశారు. అదేవిధంగా ఇంట్లో గ్యాస్ సిలిండర్ నుంచి మంటలు వస్తే ఎలా నియంత్రించాలనే అంశాన్ని డెమో ద్వారా ప్రదర్శించారు. వంట నూనె ఉన్న బాండీలో మంటలు వ్యాపిస్తే భయపడకుండా వెంటనే ఆ మంటలను ఎలా నియంత్రించాలనే విషయాన్ని కూడా వివరించారు. తడి బట్ట, ప్లాస్టిక్ బకెట్, పిండి వంటివాటితో మంటలను ఆర్పే పద్ధతులను వివరించారు. రోడ్డు ప్రమాదాల సమయంలో రెండు వాహనాలు ఢీకొని వాటి మధ్య చిక్కుకున్న వారిని ప్రత్యేక పరికరాలు ఉపయోగించి బయటకు తీసే విధానాన్ని ప్రదర్శించారు. జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో సీపీఆర్, స్ట్రెచ్చర్ వినియోగం, అత్యవసర వైద్యం అందించడంపై అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు, భూకంపాలు, వరదలు వంటి విపత్తుల సమయంలో ఒక అధికారిగా సామాజిక బాధ్యతతో తనను తాను కాపాడుకుంటూ ప్రజలను రక్షించడం ముఖ్యమని.. ఈ నేపథ్యంలో విపత్తును చూసి భీతి చెందకుండా సమయస్ఫూర్తితో వ్యవహరించి ఎలా ప్రజల ప్రాణాలు కాపాడొచ్చనే దానిపై మాక్ మాక్ డ్రిల్ నిర్వహించి, అన్ని శాఖల అధికారులకు అవగాహన కల్పించినట్లు- తెలిపారు. విపత్తు స్పందన, అగ్ని మాపక శాఖ అధికారులకు ఎలాగూ అవగాహన ఉంటుందని.. ఇదే విధంగా వ్యవసాయం, ఉద్యాన, పరిశ్రమలు వంటి శాఖల అధికారులు కూడా సరైన అవగాహన కలిగియుండాలనే ఉద్దేశంతో మాక్ డ్రిల్ నిర్వహించినట్లు- తెలిపారు. విజయవాడలో వరదల సమయంలో గౌరవ ముఖ్యమంత్రి కలెక్టరేట్‌లోనే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షించారని.. ఆ సమయంలో జిల్లా అధికార యంత్రాంగం విశేష సేవలందించిందని, ఇప్పుడు విపత్తు స్పందనలో వారిలో నైపుణ్యాలు పెంచేందుకు మాక్ డ్రిల్ ఉపయోగపడుతుందన్నారు. అగ్నిమాపక, రెవెన్యూ, పోలీస్, వైద్య ఆరోగ్యం తదితర శాఖల అధికారులు, సిబ్బందితో పాటు- ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వాలంటీ-ర్ల భాగస్వామ్యంతో మాక్ డ్రిల్స్ నిర్వహిస్తున్నామని, డివిజన్లలోనూ ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు-చేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌వో ఎం. లక్ష్మీ నరసింహం, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, జిల్లా అగ్నిమాపక అధికారి (డీఎఫ్‌వో) ఏవీ శంకరరావు, సహాయ డీఎఫ్‌వో కె.వినయ్, ఎస్ఎఫ్‌వో కె.నరేష్, కలెక్టరేట్ ఏవో ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. కొల్లేటి రమేష్, ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీకళాశాల ఎన్‌సీసీ కోఆర్డినేటర్ డా. డి.యుగంధర్, వివిధ శాఖల అధికారులు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఉఫాది ఫీల్డ్ అసిస్టెంట్ అవమానం

## సెల్ఫీ వీడియోతో ఆత్మహత్య చేసుకున్న యువతి

**విజయవాడ:** ఎన్టీఆర్ జిల్లా నందిగామలో అబ్బూరి మాధురీ అనే మహిళ ఆత్మహత్య కలకలం రేపుతోంది.. సూసైడ్ కు ముందు సెల్ఫీ వీడియో రికార్డు చేసి మాధురి.. తాను ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలు వెల్లడించింది.. చందర్లపాడు మండలం సంగళ్లపాలెంలో అబ్బూరి మాధురి.. తన కుటుంబంతో కలిసి ఉంటుంది.. గ్రామీణ ఉపాధి హామీ పథకం పనికి వెళ్లగా ఫీల్డ్ అసిస్టెంట్ మైలా రవితేజ అవమానించటంతో మనస్తాపంతో సూసైడ్ చేసుకుంటున్నానని.. తన సూసైడ్ కు రవితేజ కారణమని.. అతడిపై చర్యలు తీసుకోవాలని.. స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యను తన సెల్ఫీ వీడియోలో మాధురి కోరింది.. ఆ తర్వాత పురుగుల మందు తాగటంతో మాధురి మృతి చెందింది. సూసైడ్ కు ముందు మాధురి మాట్లాడిన సెల్ఫీ వీడియో ఇప్పుడు వైరల్ గా మారింది.. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు.. విచారణ చేపట్టారు.



# సేవాభావానికి పెట్టింది పేరు వారు

**ఆస్పత్రుల్లో నిరంతర సేవల్లో నర్సులు**

**మే12న అంతర్జాతీయ నర్సుల దినోత్సవం**

**విశాఖపట్టణం:** సేవాభావానికి సిస్టర్స్ పెట్టింది పేరు. ఆస్పత్రుల్లో రోగులకు సేవలు చేయడంలో నిరంతరాయంగా వారు చేస్తున్న కృషి అభినందనీయం. మే 12 అంతర్జాతీయ నర్సుల దినోత్సవం. ఆధునిక నర్సింగ్ స్థాపకురాలిగా పరిగణించబడే ఫ్లోరెన్స్ నైటింగేల్ (1820-1910) పుట్టినరోజున అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఆరోగ్య సంరక్షణ రంగంలో నర్సుల కృషి మరువలేనిది. ఆరోగ్య సంరక్షణ రంగంలో నర్సులు సమాజానికి అందించే విలువైన సేవను గుర్తుంచు కోవడానికి మే 12న అంతర్జాతీయ నర్సుల దినోత్సవంగా పాటిస్తారు. ఈ సంవత్సరం నర్సుల దినోత్సవ సందేశం 'మన నర్సులు - మన భవిష్యత్తు : నర్సుల సంరక్షణ ఆర్థిక వ్యవస్థలను బలపరుస్తుంది' గా పిలుపునిచ్చారు. అధికారికంగా నర్సులను, వారి సహకారాన్ని గుర్తించే ఆలోచన 20వ శతాబ్దం మధ్యలో రూపుదిద్దుకోవడం ప్రారంభమైంది. 1953లో, యుఎస్ ఆరోగ్య, విద్య మరియు సంక్షేమ శాఖ అధికారిణి డోరతీ సదర్లాండ్ ఈ ఆలోచనను అధ్యక్షుడు డ్వైట్ డి. ఐసెన్‌హోవర్‌కు ప్రతిపాదించారు. కానీ ఆ సమయంలో దానిని ఆమోదించలేదు. అయితే 1965లో ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ నర్సస్ (ఐసిఎన్) మే 12న అంతర్జాతీయ నర్సుల దినోత్సవంగా నిర్వహించడం ప్రారంభించింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నర్సులను గౌరవించడానికి మే 12ను 1974లో అధికారికంగా ప్రపంచవ్యాప్త వేడుకగా ప్రకటించారు. భారతదేశ ఆరోగ్య సంరక్షణ రంగానికి మలయాళీ నర్సుల సహకారం ప్రత్యేకమైనది. వారి అంకితభావం, కరుణతో, మలయాళీ నర్సులు స్వదేశంలో మరియు విదేశాలలో సమానంగా అంగీకరించబడ్డారు. క్లిష్ట పరిస్థితులలో కూడా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలలో వారు కరుణతో కూడిన సేవలను అందిస్తారు. కేరళకు చెందిన నర్సులు గల్ఫ్ దేశాల నుండి యునై-టె-డ్ స్టేట్స్, యూరప్‌కు సేవలను అందిస్తున్నారు.

కోవిడ్ మహమ్మారి

సమయంలో మలయాళీ నర్సుల సేవను ప్రపంచం మొత్తం గుర్తించింది. నిపా వైరస్‌తో మరణించిన సిస్టర్ లిని పుతుస్సేరి మలయాళీలకు గర్వకారణం, బాధాకరమని అనేకమంది పేర్కొంటు-న్నారు. వారి అంకితభావం, ఓర్పు, ప్రేమపూర్వకంగా పేషెంట్ల బాధ నుండి ఉపశమనం అందిస్తున్న మలయాళీ నర్సులకు అనేక ఉదాహరణలు ఉన్నాయి. సంక్షోభ సమయాల్లో ఆదుకున్నందుకు, రోగులను జాగ్రత్తగా చూసుకున్నందుకు, ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయినప్పుడు చిరునవ్వుతో వీడ్కోలు పలికినందుకు ధన్యవాదాలు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నర్సులందరికీ నర్సుల దినోత్సవ శుభాకాంక్షలు అంటూ నెటిజన్లు సోషల్ మీడియాలో పేర్కొన్నారు.

# వైసిపి శ్రేణలపై దాడులు తప్ప సాధించిందేమిటి?

**మాజీమంత్రి విడుదల రజనీపై పోలీసుల తీరు దారుణం**

**మండిపడ్డ మాజీ వైకాపా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా**



**కాకినాడ:** వైసీపీ శ్రేణులపై దాడులు మినహా కూటమి ప్రభుత్వం చేసిందేమీ లేదని రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఆరోపించారు. మాజీ మంత్రి విడుదల రజనీపై పోలీసులు వ్యవహరించిన తీరుపై మండిపడ్డ ఆయన.. సీఐ సుబ్బారాయుడిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అక్రమంగా వైసీపీ నేతలపై పెట్టిన కేసులు ఉపసంహరించండని, వైసీపీ నేతలను అణగద్రొక్కలనే దోరణి మానుకోవాలని సూచించారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి దారుణంగా మారిందన్నారు. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా అక్రమ అరెస్టులు చేస్తున్నారని జక్కంపూడి రాజా ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ శ్రేణులపై దాడులు మినహా కూటమి ప్రభుత్వం చేసిందేమీ లేదు. విడుదల రజనీపై పోలీసులు వ్యవహరించిన తీరు దారుణం. సీఐ సుబ్బారాయుడిని వెంటనే సస్పెండ్ చేయాలి. అక్రమంగా వైసీపీ నేతలపై పెట్టిన కేసులు ఉపసంహరించండి. వైసీపీ నేతలను అణగద్రొక్కలనే దోరణి మానుకోవాలి. ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలుపై దృష్టి పెట్టండి. తల్లికి వందనం, ఉచిత బస్సు అంటూ పథకాలకు చరమగీతం పలికారు' అని మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా తూర్పుగోదావరి జిల్లాలో మాట్లాడుతూ మండిపడ్డారు. రాష్ట్రంలో లాండ్ ఆర్డర్ పరిస్థితి దారుణంగా మారింది. రాష్ట్రంలో వైసీపీ శ్రేణులను అణిచివేయాలని చూస్తున్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న రాజ్యాంగాన్ని చూస్తే బాబాసాహెబ్ అంబేద్కర్ మనస్సు కూడా ఆవేదన చెందుతుంది. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా అక్రమ అరెస్టులు చేస్తున్నారు. అరెస్టుల విషయంలో పోలీసులు తమనుతాము ప్రశ్నించుకోవాలి. మాజీమంత్రి విడదల రజనీ విషయంలో పోలీసులు దురుసుగా ప్రవర్తించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఈ ప్రభుత్వం అమలు చేయడం లేదు. రానున్న ఎన్నికలలో వైసీపీకి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని జక్కంపూడి రాజా పేర్కొన్నారు.

# ట్రంప్ నమ్మదగిన అధినేత కాదు !

ప్రపంచంలో ఇప్పటికే రెండు యుద్ధాలు కొనసాగుతున్నాయి. వాటిని నివారించే ప్రయత్నంలో టకరంప్ విఫలం అయ్యారు. ఎన్నికల ప్రచారంలోయుద్ధ నివరాణకు కృషి చేస్తానని ట్రంప్ చేసిన హామీ విఫలం అయ్యింది. రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్దాన్ని ట్రంప్ అపలేక పోయారు. సరికదా ఉక్రెయిన్‌కు అమెరికా ఆయుధాలను సరఫరా చేసింది. అలాగే పాలస్తీనాపై ఇజ్రాయిల్ విరుచుకు పడుతోంది. అక్కడా ఇజ్రాయిల్‌కు అమెరికా ప్రత్యక్ష మద్దతు కొనసాగుతోంది. ఇజ్రాయల్ కూడా హమాస్ ఉగ్రవాదుల ఏరివేత లక్ష్యంగా యుద్ధంచేస్తోంది. ఈ యుద్ధాన్ని కూడా ఆపేందుకు ట్రంప్ ప్రయత్నించలేదు. భారత్ -పాక మధ్య అసలు యుద్ధమే మొదలు కాలేదు. కేవలం కాల్పులు మాత్రమే సాగుతున్నాయి. భారత్‌పై ఉగ్రదాడి నేపథ్యంలో ఉగ్రవాదుల ఏరివేత లక్ష్యంగా ఆపరేషన్ సింధూర్ చేపట్టింది. వందమంది ఉగ్రవాదులను మట్టుబెట్టింది. అందులో భారత్ కోరుతున్న ఉగ్రవాదులు కూడా ఉన్నారు. కానీ ఎక్కడా జనావాసలు లక్ష్యంగా దాడులకు దిగలేదు. కానీ దీనికి ప్రతిగా పాకిస్థాన్ జనావాసాలు లక్ష్యంగా దాడులకు తెగబడింది.

ఈ క్రమంలో భారత్ పాక్ ఎయిర్ బేస్‌లు మొదలు అనేక చోట్ల దాడులు చేయడంతో పాటు, పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టింది. కేవలం ప్రతిదాడులకు మాత్రమే భారత్ దిగింది. ఇక్కడ యుద్ధం అన్నదే లేదు. మరి డోనాల్డ్ ట్రంప్ ఇరు దేశాల్లో జోక్యం చేసుకుని యుద్ధ నివారణకు చర్యలు తీసుకున్నానని ఎలా చెబుతారు. పాక్ ఉగ్రవాదంలో అమెరికా కూడా నష్టపోయింది. ఈ తరుణంలో పాక్‌కు ఐఎంఎఫ్ రుణం ఇప్పించాల్సిన అవసరం ఏముందు. ట్రంప్‌కు ఎందుకు ఇక్కడ జోక్యం చేసుకోవాలని అనిపించిందన్నది ముందుముందు తేలనుంది. ఇకపోతే కాశ్మీర్ గురించి, భారత్ గురించి మాట్లాడే సమయంలో చరిత్ర కూడా తెలియకుండా ట్రంప్ అతితెలివితో వ్యవహరించారు. కాశ్మీర్ సమస్యల వెయ్యేళ్ల నుంచి ఉందని అంటూ తన డొల్లతనాన్ని బయటపెట్టుకున్నారు. నిజానికి కాశ్మీర్ సమస్య పరిష్కరించాలని భారత్ ఏనాడూ ఎవ్వరినీ కోరలేదు. భారత్- పాకిస్తాన్‌తో తమ వాణిజ్యాన్ని మరింత పెంచుకుంటామని అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ చెప్పడంలోనే ఈ తతంగం ఉందని అర్థం చేసుకోవచ్చు. తమ జోక్యంతోనే ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ సాధించామంటూ గొప్పలు చెప్పుకున్న ట్రంప్..అమెరికా అసలు లక్ష్యమేంటో ఆదివారం మరో ప్రకటన ద్వారా వెల్లడించారు. వెయ్యేళ్ల కాశ్మీర్ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం తాము మధ్యవర్తిత్వం వహిస్తామని చెప్పారు. ఓ దేశ అధ్యక్షుడు మరో దేశ సమస్య గురించి తెలియక పోవడం దౌర్భాగ్యం తప్ప మరోటి కాదు. అదే సమయంలో భారత్, పాక్ దేశాలతో వాణిజ్య అవకాశాలను గణనీయం గా పెంచుకుంటామని అసలు విషయాన్ని నిస్సిగ్గుగా అదే ప్రకటనలో వెల్లడించారు. కేవలం తన వాణిజ్య అవసరాల కోసం పాక్, భారత్‌లను వాడుకుంటానని చెప్పినందున మనం ట్రంప్ వ్యయహారశైలి పైనా అప్రమత్తంగా ఉండాల్సిందే. మధ్యవర్తిత్వం పేరిట జోక్యాన్ని పెంచుకొని అనేక దేశాల మధ్య ఆరని చిచ్చులా ఘర్షణలు రాజేసిన అమెరికా ఇప్పుడు భారత్, పాక్ విషయంలోనూ అదే ప్రయత్నం చేస్తోందని గుర్తించాలి. ట్రంప్ తాజా పోస్టుపై భారత్ ప్రభుత్వం, అమెరికా విదేశాంగ శాఖ కూడా స్పందించలేదు. అయితే 'వెయ్యి సంవత్సరాల' భారత్-పాకిస్తాన్ వివాదం గురించి ట్రంప్ తప్పుగా ప్రస్తావించడం ఇదే మొదటిసారి కాదు. 2019లో పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాశ్మీర్ సమస్యపై మధ్యవర్తిత్వం వహించడానికి సహాయం చేయమని ప్రధాని మోడీ అభ్యర్థించారని ట్రంప్ తెలిపారు. అయితే అప్పట్లో కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో దీన్ని ఖండించింది. ఇలాంటి వ్యక్తి అమెరికాకు మరోమారు అధ్యక్షుడు అయ్యాక ఇటీవల అనేక గందరగోళ చర్యలు తీసుకున్నారు. దీంతో అమెరికాలో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ప్రజలు వీధుల్లోకి వచ్చి ప్రదర్శనలు చేశారు.

ట్రంప్ తీరును దుయ్యబట్టారు. ఈ క్రమంలో మనం మన జాగ్రత్తల్లో ఉండాల్సిందే. ట్రంప్ చెప్పాడని పాక్‌ను నమ్మితే ప్రమాదమని గుర్తించాల.ఇ పహల్గాంలో భారత మహిళల సిందూరాన్ని నేలరాల్చిన పాక్ ముష్కరుల స్థావరాలపై భారత సైనిక, వైమానిక, రక్షణ దళాలు క్షిపణులతో అగ్నివర్షం కురిపించాయి. ఉగ్రవాదంపై ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్' పేరిట జరిపిన మహోగ్ర దాడిలో పాకిస్థాన్‌గడ్డపై ఇష్టారాజ్యంగా నడుపుతున్న ఉగ్రవాద శిక్షణా స్థావరాలు సమూలంగా ధ్వసం అయ్యాయి. లక్ష్యాలను ఛేదించడంలో,శత్రుస్థావరాలను నేలమట్టం చేయడంలో మన సైనిక దళాల పాటవానికి 'సిందూర్' నిలువుటద్దంగా నిలిచింది. ఒకేసారి తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై గురిపెట్టి గట్టిగా చావుదెబ్బ కొట్టడంతో పాక్ ఉక్కిరిబిక్కిరి అయ్యింది. ఇలా గత నాలుగైదు రోజులుగా మన దళాలు చేసిన దాడులతో పాక్ దిమ్మతిరిగి పోయింది. మన సత్తా ఏమిటో తెలిసింది. అలాగే చైనా, అమెరికా ఆయుధాలు ఎలా పేలిపోయాయో చూశాం.

# ఏడో రోజూ లాభాల్లో.. 80 వేల మార్క్ దాటిన సెన్సెక్స్



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా ఏడోరోజూ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు ఉన్నా.. మన మార్కెట్లు మాత్రం రాణించాయి. భవిష్యత్‌లో జరిగే వాణిజ్య చర్చల్లో చైనా దిగుమతులపై సుంకాలు తగ్గిస్తామని ట్రంప్ పేర్కొనడం, వడ్డీ రేట్ల విషయంలో విభేదిస్తున్న ఫెడ్ చీఫ్ జెరోమ్ పోవెల్‌ను తొలగించే ఉద్దేశమేదీ తనకు లేదంటూ ఆయన ప్రకటించడం మార్కెట్ సెంటిమెంట్‌ను బలపరిచింది. దేశీయంగా ఐటీ షేర్లలో కొనుగోళ్ల మద్దతు కనిపించింది. బ్యాంకింగ్ షేర్లలో లాభాల స్వీకరణ కనిపించింది. ఈ క్రమంలో సెన్సెక్స్ మళ్లీ 80వేల మార్క్ ఎగువన ముగిసింది.

సెన్సెక్స్ ఆరంభంలోనే 80 వేల మార్కును అందుకుంది. 80,142.09 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 79,595.59) లాభాల్లో ప్రారంభమైంది. ఆ తర్వాత కాస్త ఒడుదొడుకులకు లోనైనా.. మళ్లీ పుంజుకొంది. ఇంట్రాడేలలో 80,2454 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 520.90 పాయింట్ల లాభంతో 80,116.49 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 161.70 పాయింట్ల లాభంతో 24,328.95 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 24 పైసలు బలహీన పడి 85.43గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, టాటా మోటార్స్, ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఎస్‌బీఐ, యాక్సిస్ బ్యాంక్, ఐటీసీ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 68.25 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు కాస్త తగ్గుముఖం పట్టి 3239 డాలర్ల వద్ద కొనసాగుతోంది.



## బంగారం ధరలు..

**పసిడి జూన్ కాంట్రాక్టు ఈవారం ప్రతికూల ధోరణిలో చలిస్తే రూ.93,787 వద్ద మద్దతు లభించొచ్చు. ఈ స్థాయిని కోల్పోతే రూ.92,413బీ రూ.90,096 వరకు దిగిరావచ్చు. ఒకవేళ పైకి వెళితే రూ.98,421 వద్ద నిరోధం ఎదురుకావచ్చు. ఈ స్థాయిని అధిగమిస్తే రూ.1,00,307బీ రూ.1,03,055 వరకు పెరిగే అవకాశం ఉంటుంది.**



## ప్రైవేటు వినియోగం, పెట్టుబడులు పెరుగుతాయ్

### రేట్ల కోతపై ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా

ముంబయి: ప్రామాణిక వడ్డీ రేట్లలో కోత వల్ల, ప్రైవేటు వినియోగం పెరుగుతుందని.. ఫలితంగా ప్రైవేటు పెట్టుబడుల పునరుద్ధరణకు ప్రోత్సాహం అందిస్తుందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. మల్హోత్రా నేతృత్వంలోని ద్రవ్య పరపతి విధాన కమిటీ (ఎంపీసీ), స్వల్పకాలిక రుణ రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించి, 6 శాతానికి పరిమితం చేస్తూ, ఈ నెల 9న ప్రకటించిన సంగతి విదితమే. ఫిబ్రవరి సమీక్షలోనూ రెపోరేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించిన సంగతి విదితమే. 'రిటెయిల్ ద్రవ్యోల్బణం లక్షిత 4 శాతం వద్ద ఉన్నప్పుడు, ఆర్థిక వ్యవస్థ వృద్ధి వేగాన్ని పెంచడానికి అనువుగా ద్రవ్య విధానం ఉండాలి. అంతర్జాతీయంగా అనిశ్చితి పరిస్థితులు ఉన్నందున, దేశీయ గిరాకీని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉంద'ని ఎంపీసీ సమావేశంలో మల్హోత్రా అభిప్రాయ పడ్డారు. పరపతి విధాన సమీక్ష ముఖ్యాంశాలను ఆర్‌బీఐ బుధవారం వెల్లడించింది. ఎంపీసీ తదుపరి సమావేశం జూన్ 4-6 తేదీల్లో జరగనుంది.

# రూ.12,800 కోట్లతో 2 అణు రియాక్టర్లు నిర్మించనున్న ఎంఈఐఎల్



### ఎన్‌పీసీఐఎల్ నుంచి ఆర్డర్

హైదరాబాద్: 2 అణు రియాక్టర్ యూనిట్ల నిర్మాణానికి న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐఎల్) నుంచి ఆర్డర్ లభించిందని హైదరాబాద్‌కు చెందిన మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ఎంఈఐఎల్) వెల్లడించింది. ఇప్పటివరకు ఎన్‌పీసీఐఎల్ ఒకేసారి జారీ చేసిన అతిపెద్ద ఆర్డర్ ఇదే. దీని ప్రకారం కర్ణాటకలోని కైగా అణువిద్యుత్తు కేంద్రంలో 700 మెగావాట్ల సామర్థ్యం గల 2 అణు రియాక్టర్లను ఎంఈఐఎల్ నిర్మించాల్సి ఉంటుంది. వీటిని కైగా యూనిట్ 5, యూనిట్ 6 అని పిలుస్తారు. దీంతో అణు విద్యుత్తు ప్రాజెక్టుల నిర్మాణంలోకి ఎంఈఐఎల్ గ్రూప్ అడుగుపెట్టినట్లు అవుతోంది. ఈ పర్చేజ్ ఆర్డర్‌కు సంబంధించిన పత్రాలను ముంబయిలోని ఎన్‌పీఐసీఎల్ కేంద్ర కార్యాలయంలో తన బృందంతో కలిసి ఎంఈఐఎల్ డైరెక్టర్ సుబ్బయ్య అందుకున్నారు. ఈ ప్రాజెక్టు నిర్వహణకు తగిన సంస్థను ఎంపిక చేయడానికి ఎన్‌పీసీఐఎల్ తొలిసారిగా క్వాలిటీ-కమ్-కాస్ట్-బేస్డ్ సెలక్షన్ విధానాన్ని అనుసరించింది. బీహెచ్‌ఈఎల్, ఎల్అండ్‌టీ తదితర అగ్రశ్రేణి సంస్థలతో పోటీపడి ఈ కాంట్రాక్టును సొంతం చేసుకున్నట్లు ఎంఈఐఎల్ పేర్కొంది. పోటీ ధర కోట్ చేయడం, సాంకేతిక నైపుణ్యం వల్లే తమకు ఈ అవకాశం లభించిందని వివరించింది. ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, నిర్మాణ (ఈపీసీ) పద్ధతిలో ఈ ఆర్డరును సకాలంలో పూర్తి చేస్తామనే విశ్వాసాన్ని సంస్థ వ్యక్తం చేసింది. ఎంఈఐఎల్ గ్రూపు విద్యుత్తు, హైడ్రోకార్బన్స్, నీటిపారుదల, చమురు- సహజవాయువు, రక్షణ, రవాణా రంగాల్లో మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు నిర్వహిస్తోంది.

## ప్యూర్ ఈవీ నుంచి గ్రిడ్ స్టోరేజ్ ఉత్పత్తి



హైదరాబాద్: విద్యుత్తు ద్విచక్ర వాహనాల సంస్థ అయిన ప్యూర్ ఈవీ, కొత్తగా బ్యాటరీ ఆధారిత 5 మెగావాట్ల ప్యూర్‌పవర్ గ్రిడ్ స్టోరేజ్ ఉత్పత్తిని ఆవిష్కరించింది. సౌర, పవన విద్యుత్తు ప్రాజెక్టుల్లో దీన్ని ఉపయోగిస్తారు. దీంతో పాటు భారీ వాణిజ్య, పారిశ్రామిక ప్రాంగణాల్లో, జాతీయ రహదార్లపై ఈవీ ఫాస్ట్ చార్జింగ్ స్టేషన్లలో ఇది ఎంతో ప్రయోజనకారిగా ఉంటుందని ప్యూర్ ఈవీ ఎండీ నిషాంత్ వివరించారు. విద్యుత్తు నిల్వ ఉత్పత్తులను ఆవిష్కరించడానికి వచ్చే 18- 36 నెలల వ్యవధిలో రూ.400 కోట్ల వరకు పెట్టుబడి పెట్టనున్నట్లు ఆయన వివరించారు. దీనివల్ల ప్రస్తుతం ఉన్న 250 మెగావాట్ల సామర్థ్యం, 2.5 గిగావాట్లకు పెరుగుతుందని పేర్కొన్నారు. బ్యాటరీ టెక్నాలజీ, పవర్ ఎలక్ట్రానిక్స్ విభాగంలో ఎంతో నైపుణ్యాన్ని సాధించడం ద్వారా గ్రిడ్ స్థాయి ఉత్పత్తిని తీసుకురాగలిగినట్లు తెలిపారు. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ (బిఈఎస్ఎస్) ఉత్పత్తులకు డిమాండ్ గణనీయంగా పెరుగుతోందని వివరించారు.

## ఏథర్ ఎనర్జీ రూ.2,981 కోట్ల ఐపీఓ..

### ధరల శ్రేణి వివరాలు ఇవే


ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఏథర్ ఎనర్జీ ఐపీఓ ధరల శ్రేణిని ప్రకటించింది. రూ.2,981 కోట్ల ఐపీఓకు సంబంధించి ఒక్కో షేరు ధరల శ్రేణిని రూ.304-321గా పేర్కొంది. ఏప్రిల్ 28 నుంచి 30 వరకు సబ్‌స్క్రిప్షన్‌కు అందుబాటులో ఉంటుంది. యాంకర్ ఇన్వెస్టర్లకు 25న విండో తెరుచుకోనుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మెయిన్ బోర్డు నుంచి పబ్లిక్ ఆఫర్‌కు వస్తున్న తొలి ఐపీఓ ఇదే కావడం గమనార్హం.

ఏథర్ ఎనర్జీ సంస్థ ఈ పబ్లిక్ ఇష్యూలో తాజా షేర్ల జారీ ద్వారా రూ.2,626 కోట్లు సమీకరించనుంది. దీంతోపాటు 1.1 కోట్ల ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయించనున్నారు. ప్రమోటర్లు, వాటాదారులు తమ వాటాలను ఆ మేర తగ్గించుకోనున్నారు. రూ.11,956 కోట్ల విలువ వద్ద మొత్తం రూ.2,981 కోట్లు మార్కెట్ నుంచి సమీకరించేందుకు కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ఐపీఓ ద్వారా సమీకరించిన నిధులను మహారాష్ట్రలోని ద్విచక్ర వాహన ఫ్యాక్టరీ ఏర్పాటుతో పాటు రుణాన్ని తగ్గించుకునేందుకు కంపెనీ వినియోగించుకోనుంది. కొంత మొత్తాన్ని రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సామర్థ్యాలు పెంచుకోవడానికి వినియోగించబోతోంది.

ఐపీలో భాగంగా 75 శాతం షేర్లను క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్లకు కంపెనీ కేటాయించింది. 15 శాతం నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు, 10 శాతం షేర్లను రిటైల్ ఇన్వెస్టర్లకు రిజర్వ్ చేసింది. యాక్సిస్ క్యాపిటల్, హెచ్‌ఎస్‌బీసీ సెక్యూరిటీస్, జేఎం ఫైనాన్షియల్, నొమురా బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి. మరో విద్యుత్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్.. గతేడాది రూ.రూ.6,415 కోట్లను ఐపీఓ ద్వారా సమీకరించింది. విద్యుత్ వాహన విభాగంలో ఐపీఓకు వస్తున్న రెండో సంస్థగా ఏథర్ ఎనర్జీ నిలవనుంది.

## ఇన్‌స్టా వీడియో ఎడిటింగ్ కోసం ప్రత్యేక యాప్

ప్రముఖ సామాజిక మాధ్యమం ఇన్‌స్టాగ్రామ్ క్రియేటర్లకు గుడ్‌న్యూస్. ఆ సంస్థ నుంచి వీడియో ఎడిటింగ్ కోసం ప్రత్యేక యాప్ ఎట్టకేలకు అందుబాటులోకి వచ్చింది. 'ఎడిట్స్' పేరుతో దీన్ని విడుదల చేసింది. మూడు నెలల క్రితమే దీన్ని ప్రకటించిన ఆ సంస్థ.. మంగళవారం నుంచి యూజర్లకు అందుబాటులోకి తెచ్చింది. మొబైల్‌లోనే సులువుగా వీడియో ఎడిటింగ్ చేసుకునేందుకు వీలుగా ఈ యాప్‌ను తెచ్చారు. ఆండ్రాయిడ్, ఐఓఎస్ యూజర్లు వినియోగించుకోవచ్చు. ఈ యాప్ ద్వారా హై క్వాలిటీ ఫుటేజీని రికార్డు చేయడంతోపాటు ఎడిటింగ్ టూల్స్ ద్వారా సులువుగా వీడియోలను ఎడిట్ చేసుకోవచ్చు. సింగిల్ క్లిక్‌తో టచ్ అప్, గ్రీన్ స్క్రీన్, మ్యూజిక్ క్యాటలాగ్, టైమర్, కౌంట్‌డౌన్ వంటి టూల్స్‌ను వినియోగించుకోవచ్చు. ఎడిట్స్ సాయంతో స్టిల్ ఇమేజులను సైతం ఏఐ యానిమేషన్ సాయంతో వీడియోగా మార్చుకోవచ్చు. గ్రీన్ స్క్రీన్, వీడియో ఓవర్‌లే ఆప్షన్ ద్వారా బ్యాగ్రౌండ్‌ను మార్చుకోవచ్చు. యాప్‌లో బ్యాగ్రౌండ్ నాయిస్‌ను క్లియర్‌చేసి మెరుగైన ఆడియోను అందిస్తుంది. ఎడిట్స్‌లో ఎడిట్ చేసిన వీడియోలను మెటా యాప్స్ అయిన ఫేస్‌బుక్, ఇన్‌స్టాలో వెంటనే షేర్ చేసుకోవచ్చు. ఈ వీడియోను వాటర్‌మార్క్ లేకుండా ఇతర ప్లాట్‌ఫామ్స్‌లోనూ వినియోగించుకోవచ్చు.




## ఫుల్ జోష్‌లో స్టాక్ మార్కెట్లు.. సెన్సెక్స్ 1800 పాయింట్లు జంప్

దేశీయ మార్కెట్లు నేడు ఫుల్ జోష్‌లో ఉన్నాయి. భారీ లాభాల్లో కదలాడుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు, భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం వంటి పరిణామాలతో బుల్ పరుగులు తీస్తోంది. దాంతో సెన్సెక్స్ ఏకంగా 1800 పాయింట్లకు పైగా పెరగ్గా.. నిఫ్టీ 24,500 మార్క్ పైన ట్రేడ్ అవుతోంది. ఉదయం 9.25 గంటల సమయంలో సెన్సెక్స్ 1847 పాయింట్ల లాభంతో 81,313 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 571 పాయింట్లు ఎగబాకి 24,579 దగ్గర కొనసాగుతోంది. నిఫ్టీలో జియో ఫైనాన్షియల్, శ్రీరామ్ ఫైనాన్స్, లార్సెన్, యాక్సిస్ బ్యాంక్, టాటా మోటార్స్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. సిప్లా స్టాక్స్ నష్టాల్లో ట్రేడింగ్‌ను మొదలుపెట్టాయి. మార్కెట్ల ర్యాలీకి కారణాలివే..

'ఆపరేషన్ సిందూర్ తర్వాత సైనిక ఘర్షణను ఆపేందుకు భారత్-పాకిస్థాన్ మధ్య శనివారం కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. ఇరు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు కాస్త తగ్గడం మదుపర్ల సెంటిమెంట్‌ను బలపర్చింది.

ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య వాణిజ్య వివాదాన్ని తగ్గించే లక్ష్యంతో అమెరికా-చైనా మధ్య జరిగిన చర్చలు సానుకూలంగా ముగిసినట్లు తెలుస్తోంది. వాణిజ్య యుద్ధంలో నష్టాన్ని తగ్గించే దిశగా ట్రేడ్ డీల్ కు ఇరుదేశాలు సుముఖత చూపించినట్లు వార్తలు వస్తున్నాయి.

ఎప్పటినుంచో చర్చల దశలో ఉన్న భారత్- బ్రిటన్ మధ్య వాణిజ్య ఒప్పందం ఖరారైన సంగతి తెలిసిందే. అలాగే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై తదుపరి దశ చర్చలు జరిపేందుకు భారత్, ఐరోపా సమాఖ్య (ఈయూ) ప్రతినిధులు సోమవారం సమావేశం కానున్నారు. సాధ్యమైనంత త్వరగా మొదటి దశ ఒప్పందం కుదుర్చుకోవడమే లక్ష్యమని అధికార వర్గాలు తెలిపాయి. అంతర్జాతీయ వాణిజ్య అనిశ్చితుల నేపథ్యంలో.. రెండు దశల్లో ఒప్పందాన్ని కుదుర్చుకునేందుకు ఇరు వర్గాలు అంగీకరించాయి.

# పిల్లల్ని ఇలా పెంచితే.. బెస్ట్ పేరెంట్స్ మీరే





పిల్లల పెంపకం సులభమైన విషయం కాదు. పిల్లల భవిష్యత్తు గురించిన చాలా విషయాలు తల్లిదండ్రుల ఆలోచనలు, ఆచరణ, పెంపకంపైనే ఆధారపడి ఉంటాయి. తల్లిదండ్రులు పిల్లల్ని.. సరైన దారిలో నడిపించడంతో పాటు.. వారిని బాధ్యతాయుతంగా తీర్చిదిద్దాలి. పిల్లల మంచిగా పెంచడానికి ఎలాంటి టిప్స్ ఫాలో అవ్వాలో ఈ స్టోరీలో చూద్దాం.
ఫ్రెండ్లీగా ఉండండి.. చాలామంది తల్లిదండ్రులు వారి పిల్లలతో ఫ్రెండ్లీగా ఉండరు. వాళ్లమీద యజమాయిషీ చేయిస్తూ ఉంటారు. తల్లిదండ్రులు, పిల్లల మధ్య స్నేహపూర్వకమైన వాతావరణం ఉండదు. కొంతమంది పిల్లలు వాళ్ల సమస్య గురించి చెప్పినా కసురుకుంటూ ఉంటారు. దీంతో చిన్నారులు వారి మనసులోని భావాలను తల్లిదండ్రులతో పంచుకోవడానికి ఇష్టపడరు. ఇలాంటి వాతావరణం కుటుంబ సభ్యుల మధ్య ఉండటం అంత మంచిది కాదు. అందుకే ఇంట్లో ఎప్పుడూ స్నేహపూర్వకమైన, సరదాలతో కూడిన వాతావరణం ఉండేలా తల్లిదండ్రులు చూసుకోవాలి. అలాగని పూర్తిగా వారికి స్వేచ్ఛనివ్వమని కాదు. వారికి స్నేహహస్తాన్ని అందిస్తూనే.. తప్పు చేస్తున్నప్పుడల్లా హెచ్చరిస్తుండాలి.
అరవొద్దు.. పిల్లలకు కొన్నిసార్లు చిన్న చిన్న పనులు చేయమని చెప్తుంటాం. వారు ఆ పనులు చేయకపోతే తిట్టడం, కొట్టడం, అరవడం చేస్తే పిల్లలు ఇంకా మొండిగా తయారవుతారు. ఆప్యాయంగా దగ్గరకి పిలుచుకుని చెప్తే పిల్లలు మాట వింటారు. వేరేవాళ్లతో పోల్చవద్దు.. చాలామంది తల్లిదండ్రులు వారి పిల్లలను వేరే పిల్లలతో పోలుస్తారు. ఇలా చేస్తే.. వాళ్లు నెగటివ్‌గా ఎఫెక్ట్ అవుతుంటారు. మీ పిల్లల్లో ఉన్న ప్రత్యేక లక్షణాలను తెలుసుకోండి. వాటిని మెరుగుపరచడానికి కావలసిన తోడ్పాటు అందించండి. ఇతరులతో పోల్చకండి. మీ పిల్లలు అందరికంటే ప్రత్యేకమైన వారిని గుర్తించండి. ఒత్తిడి పెట్టవద్దు.. కొందరు తల్లిదండ్రుల వారి పిల్లలపై లక్ష్యాలు, ఆశయాలను బలవంతంగా రుద్దుతుంటారు. ఇలాంటి వాతావరణంలో పెరిగే చిన్నారులు తీవ్రమైన ఒత్తిడికి గురవుతుంటారు. ఫలితంగా వారు చేయాలనుకున్న వాటిని చేయలేకపోతుంటారు. అంతేకాదు.. ఒత్తిడి కారణంగా వాళ్లలో క్రియేటివిటీ పోతుంది. వాళ్ల ఆసక్తిని గుర్తించి, వారిని ఎంకరేజ్ చేయాలి.

# మీ కళ్లు బాగా కనిపిస్తాయ్..!

మనిషికి కంటిచూపు చాలా ముఖ్యమని మనకు తెలుసు. కానీ, డిజిటల్ జనరేషన్‌లో దృష్టి సమస్యలు ఎక్కువ అవుతున్నాయి. వయస్సు మీద పడే కొద్దీ.. రావాల్సిన ఇబ్బందులు చిన్నవయస్సు లోనే వచ్చేస్తున్నాయ్. దేశంలో ప్రతి వందమంది చిన్నారుల్లో ఇద్దరి నుంచి ఐదుగురి వరకు కంటి సమస్యలతో బాధపడుతున్నట్లు, గ్రామీణ ప్రాంతాల్లో కంటే పట్టణాల్లోనే వీరి సంఖ్య ఎక్కువగా ఓ సర్వేలో తేలింది. ఈ ప్రపంచ దృష్టి దినోత్సవం.. ప్రతి ఏడాది అక్టోబర్ రెండో గురువారం నాడు దృష్టి దినోత్సవం నిర్వహిస్తుం టారు. కంటి ఆరోగ్యం, దృష్టి సంరక్షణపపై అవగాహన పెంచ డానికి ఇది జరుపుతారు. ఈ నేపథ్యంలో.. కంటి ఆరోగ్యానికి హాని చేసే అలవాట్లు, కంటిని సంరక్షించే అలవాట్ల గురించి ఈ స్టోరీలో చూద్దాం.
ఆరోగ్యకరమైన ఆహారం.. కంటి ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి పోషకాలు పుష్కలంగా ఉండే ఆహారం తీసుకోవాలి. ముఖ్యంగా విటమిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారాలు తీసుకోండి. ఇవి వయస్సు-సంబంధిత మచ్చల క్షీణత, కంటిశుక్లం వంటి అనారోగ్యాల ముప్పును తగ్గించడానికి సహాయపడుతుంది.
ప్రశాంతంగా నిద్రపోండి.. కంటి ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి ప్రశాంతమైన నిద్ర చాలా అవసరం. నిద్రను నిర్లక్ష్యం చేస్తే.. కళ్లు పొడిబారడం, కంటి సమస్యలు, దృష్టి సమస్యలు ఎదురవుతాయి.
రెగ్యులర్ కంటి పరీక్షలు చేయించుకోండి.. మీ కళ్లను ఆరునెలలకు, ఏడాదికి ఒకసారైన వైద్య పరీక్షలు చేయించుకోవాలి. దీంతో కంటి సమస్యలు, దృష్టి సమస్యలను ముందుగానే గుర్తించచ్చు.
సరిపడా నీళ్లు తాగండి..కళ్లను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి, సరిపడా నీళ్లు తాగడం చాలా ముఖ్యం. హైడ్రేట్‌గా ఉండే.. కళ్లు పొడిబారవు, కంటి లూబ్రికేషన్‌ను మెయింటేన్ చేయవచ్చు. మీ కళ్లను రక్షించుకోవడానికి రోజుకు.. కనీసం 8 గ్లాసుల నీళ్లు తాగాలి.
సన్‌గ్లాసెస్ పెట్టుకోండి.. బయటకు వెళ్లినప్పుడు మీ కళ్లను యూవీ కిరణాల నుంచి సంరక్షించుకోవడానికి.. సన్ గ్లాసెస్ పెట్టుకోండి. తద్వారా, సూర్యరశ్మి వలన కలిగే కంటిశుక్లం, కంటి సమస్యల ముప్పును తగ్గిస్తుంది.
స్క్రీన్‌కు బ్రేక్ ఇవ్వండి.. ఎక్కువసేపు స్క్రీన్‌లను చూస్తూ ఉండటం వలన డిజిటల్ కంటి ఒత్తిడి, కళ్లు పొడిబారడం, దృష్టి సమస్యలకు కారణమవుతుంది. మీ కళ్లకు విశ్రాంతి ఇవ్వడానికి డిజిటల్ స్క్రీన్‌లకు కొంత బ్రేక్ ఇవ్వండి.
పరిశుభ్రత పాటించండి.. మురికి చేతులతో మీ కళ్లను తాకవద్దు. అపరిశుభ్రంగా ఉన్న చేతులతో కళ్లు తాగితే కంటి ఇన్ఫెక్షన్ల ముప్పు పెరుగుతుంది.








వీటికి దూరంగా ఉండండి.. స్మోకింగ్‌కు దూరంగా ఉండండి.. స్మోకింగ్ కంటిశుక్లం, మచ్చల క్షీణత, కంటి సమస్యల ముప్పు పెంచుతుంది. ధూమపానం.. కళ్లను పొడిబారేలా చేస్తుంది. కంటి ఆరోగ్యానికి హాని చేస్తుంది.
కళ్లను రుద్దొద్దు.. తరచుగా కళ్లను రుద్దడం వల్ల చికాకు, మంట వంటి సమస్యలు ఎదురవుతాయి. దీని కారణంగా.. కార్నియాకు హాని కలిగే ప్రమాదం ఉంది. కళ్లను తరచూ రద్దితే.. కళ్లు పొడిబారడం, కండ్లకలక, కంటి సమస్యలను తీవ్రతరం చేస్తుంది.
కాంటాక్ట్ లెన్స్ పరిశుభ్రత పాటించకపోతే.. కాంటాక్ట్ లెన్స్‌లను సరిగ్గా శుభ్రం చేయకపోవడం, వాటిని జాగ్రత్తగా చూసుకోవడం వల్ల కంటి ఇన్ఫెక్షన్‌లు, కార్నియల్ అల్సర్‌లు, మీ కంటి చూపును దెబ్బ తీసే ప్రమాదం ఉంది.
లక్షణాలను నిర్లక్ష్యం చేస్తే.. అస్పష్టమైన దృష్టి, కంటి నొప్పి, దృష్టిలో ఆకస్మిక మార్పులు వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేస్తే.. అవసరమైన వైద్య సంరక్షణను ఆలస్యం అయ్యే ప్రమాదం ఉంది. ఇది మీ కంటి అనారోగ్యాన్ని మరింత తీవ్రతరం చేస్తుంది.
స్క్రీన్ టైమ్ ఎక్కువ వద్దు.. కంప్యూటర్‌లు, ఫోన్‌లు, టాబ్లెట్‌లు వంటి డిజిటల్ స్క్రీన్‌లు ఎక్కువగా చూస్తే.. కంటి ఒత్తడి, కళ్లు పొడిబారడం, దృష్టి సమస్యలు ఎదరవుతాయి. మీ కంటి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవడానికి.. వాటికి దూరంగా ఉండటం మేలు.


# ఇంట్లో ఫ్యాన్‌ని ఈజీగా ఇలా క్లీన్ చేయండి..


మనం ఇంటి ఎంత క్లీన్ చేసినా ఫ్యాన్‌ని క్లీన్ చేయడం మర్చిపోతుంది. దీని వల్ల ఫ్యాన్‌కి దుమ్ము, ధూళితో నిండి ఉంటుంది. అలాంటప్పుడు ఏం చేయాలంటే..
చాలా మంది ఇళ్లలో నేల బానే ఉంటుంది. ఫ్యాన్ మాత్రమే దుమ్ము పట్టి ఉంటుంది. అయితే,ఫ్యాన్‌ని కచ్చితంగా క్లీన్ చేయాలి. లేకపోతే ఇంట్లోనే మొత్తం దుమ్ము పడుతుంది. అలా కాకుండా ఉండాలంటే కొన్ని టిప్స్ పాటించాలి. నెలకోసారి క్లీనింగ్.. మనం ప్రతిరోజు ఇంటిని క్లీన్ చేస్తాం. అయితే, వారానికి ఓసారైనా దుప్పట్లని క్లీన్ చేస్తారు. ఫ్యాన్స్‌ని మాత్రం మర్చిపోతారు. అలా కాకుండా కనీసం నెలకోసారైనా ఫ్యాన్‌ని క్లీన్ చేయండి. దీని వల్ల పట్టిన దుమ్ము పోతుంది. చక్కగా కనిపిస్తుంది.
చీపురుతోనే.. అందరూ కూడా రోజు ఇంటిని ఊడుస్తారు. అయితే, వారానికి ఓ సారైనా అదే చీపురుతో దుమ్ముని దుల పండి. ప్రతి రూమ్‌ని క్లీన్ చేసినప్పుడు ఇలా ఫ్యాన్‌ని కూడా క్లీన్ చేయండి. ఇంటి పై కప్పు క్లీన్ చేయడం.. అందరరూ ఇంటిని క్లీన్ చేస్తారు. కానీ, పైకప్పుని క్లీన్ చేయరు. దీని వల్ల ఫ్యాన్‌పై కూడా దుమ్ము పేరుకుపోతుంది. అలా కాకుండా ఉండాలంటే ఎప్పటికప్పుడు పై కప్పుని క్లీన్ చేయండి. కర్టెన్స్ వాడడం.. అయితే, ముందుగా ఇంట్లోకి దుమ్ము రాకుండా చూడండి. దీని వల్ల ఫ్యాన్స్‌పై త్వరగా దుమ్ము పడుతుంది. ముఖ్యంగా, మెయిన్ డోర్, కిటికీలు, తలుపులు మూసి ఉంచండి. వీలు కాకపోతే కర్టెన్స్ వాడండి. దీని వల్ల ఇంట్లోకి దుమ్ము రాకుండా ఉంటుంది. నీటితో తుడవడం.. దుమ్ము మొత్తం దులిపాక ఓ సారి తడిగుడ్డతో తుడవడం, నీరు చల్లి తుడవండి. ఆ తర్వాత పూర్తిగా ఆరిపోయేలా చూడండి. కొద్దిగా కూడా నీరు ఉండొద్దు. అదే విధంగా, తుడిచేటప్పుడు ముందుగా పవర్ ఆఫ్ చేస్తే మంచిదని గుర్తుపెట్టుకోండి.

# కొబ్బరి పాలలో కలిపి జుట్టుకి అప్లై చేస్తే పొడుగ్గా పెరుగుతుంది



కొబ్బరి పాలలో ఈ రెండు కలిపి జుట్టుకి అప్లై చేస్తే పొడుగ్గా పెరుగుతుంది. కొబ్బరి పాలలో ఎన్నో హెల్తీ, బ్యూటీ బెనిఫిట్స్ దాగి ఉన్నాయి. కూరల్లో కొబ్బరిపాలు వేసి వండుతారు. చర్మ ఆరోగ్యానికి, జుట్టు ఆరోగ్యాన్ని కాపాడడంలో కొబ్బరి పాలని వాడొచ్చు. కొబ్బరిపాల వల్ల వివిధ ప్రయోజనాలను, చర్మ సంరక్షణకు ఎలా వాడాలో చూద్దాం. కొబ్బరిపాలతో ప్రయోజనాలు.. కొబ్బరి పాలలో ఉండే లారిక్ యాసిడ్ గుండె ఆరోగ్యానికి మంచిది. కొలెస్ట్రాల్‌ని తగ్గించడంలో సాయపడుతుంది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా సాయపడుతుంది. ఆహారంతో పాటు కూరల్లో కొబ్బరి పాలని చేర్చుకోవడం వల్ల జీర్ణశక్తి మెరుగుపరచడంలో సాయపడతాయి. ఇది ఎసిడిటీ, గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యల్ని తగ్గించంలో సాయపడుతుంది. చర్మానికి.. చర్మాన్ని క్లీన్ చేయడంలో రెండు టీ స్పూన్ల చిక్కటి కొబ్బరి పాలని తీసుకోండి. దీంట్లో శుభ్రమైన గుడ్డని ముంచి ముఖానికి రాయండి. దీని వల్ల చర్మంలోని మురికి, జిడ్డు పోతుంది. అదే విధంగా, కొబ్బరిపాలు, తేనె, గుడ్డు మూడింటిని కలిపి ఫేస్ మాస్క్ వేసుకోవచ్చు. దీని వల్ల చర్మం తేమగా, మృదువుగా తయారవుతుంది. హైడ్రేషన్.. చర్మం తేమని నిలుపుకోవడంలో సాయపడుతుంది. కొబ్బరిపాలు చర్మాన్ని తేమగా, మృదువుగా ఉంచుతాయి. ఇది చర్మ తేమని కోల్పోకుండా చేస్తుంది. చర్మం పొడిబారకుండా, ముడతలు లేకుండా మంచి చర్మాన్ని పొందడానికి సాయపడుతుంది. అలాగే, ఇది చర్మం స్థాయిని బ్యాలెన్స్ సాయపడుతుంది. ఇది చర్మాన్ని బ్యాక్టీరియాతో పాటు ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడుతుంది. చర్మానికి మంచి గ్లో రావడానికి కొబ్బరిపాలు బాగా ఉపయోగపడతాయి. ఇందులో ఉండే విటమిన్ సి, విటమిన్ ఇ చర్మ కాంతిని మెరుగుపరుస్తుంది. ఇది చర్మంపై నల్ల మచ్చలు, మడతలు తగ్గించడానికి సాయపడుతుంది. కొబ్బరి పాలతో బ్యూటీ బెనిఫిట్స్.. కొబ్బరిపాలను మనం బ్యూటీని పెంచుకోవడంలో కూడా వాడుకోవచ్చు. ఇందులో యాంటీ ఆక్సిడెంట్స్, పోషకాలు, మినరల్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇది స్కిన్ బ్యూటీ, ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో చాలా సాయపడుతుంది. కొబ్బరిపాలను క్రమం తప్పకుండా, కనీసం వారానికి ఓసారి వాడే వారికి బ్యూటీ బెనిఫిట్స్ అందుతాయి. ఎముకల ఆరోగ్యం.. ఎముకల ఆరోగ్యాన్ని మెరుగ్గా చేయడంలో కూడా కొబ్బరి పాలు బాగా ఉపయోగపడతాయి. కొబ్బరి పాలలో ఉండే కాల్షియం ఎముకలు, దంతాల ఆరోగ్యానికి సాయపడుతుంది. ఇది బోలు ఎముకల సమస్యని తగ్గించడంలో సాయపడు తుంది. అదే విధంగా, కొబ్బరిపాలు శరీరంలో మంటను తగ్గించడంలో సాయపడు తుంది. కొబ్బరి పాలలో యాంటీ ఆక్సిడెంట్స్ మంటను తగ్గిస్తాయి. ఆర్థరైటిస్, రుమాటాయిడ్ ఆర్థరైటి స్ వంటి పరిస్థితులకు ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. ఇమ్యూనిటీని బలంగా చేస్తుంది. కొబ్బరిపాలలో ఉండే విటమిన్లు, మినరల్స్ ఇమ్యూనిటీని బలంగా చేస్తా యి. ఇది ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా శరీరాన్ని కాపాడుతుంది. జుట్టు ఆరోగ్యాన్ని కాపాడేందుకు కొబ్బరిపాలు, గుడ్డు, పెరుగు కలిపి హెయిర్ మాస్క్ తయారు చేయండి. దీనివల్ల జుట్టుకి పోషణ అందుతుంది. తేమగా ఉంటుంది. వారా నికి ఓ సారి అప్లై చేస్తే మంచిది. జుట్టు ఆరోగ్యాన్ని మెరుగు పరచడం లో సాయపడుతుంది.

# ఇలా స్టౌ బర్నర్స్ క్లీన్ చేస్తే మంట పెద్దగా వస్తుంది..

స్టౌ మురికిగా ఉంటే చూడ్డానికి ఇబ్బందిగా ఉంటుంది. వంటలు చేసినప్పుడు నూనె పడి జిడ్డుగా మారుతుంది. అలాంటప్పుడు కొన్ని టిప్స్ పాటించి కొత్తగా మెరిపించొచ్చు. అవేంటో చూద్దాం. కిచెన్‌లో ఉండే ముఖ్య వస్తువుల్లో స్టౌ ఒకటి. స్టౌ ఒక్కదాన్ని నీట్‌గా ఉంచితే కిచెన్ మొత్తం క్లీన్‌గా అనిపిస్తుంది. అందుకే ఎప్పటికప్పుడు క్లీన్ చేస్తుండాలి. కానీ, ఎంత క్లీన్ చేసినా కొన్ని సార్లు స్టౌ జిడ్డుగా ఉంటుంది. అలాంటప్పుడు స్టౌని నీట్‌గా ఎలా క్లీన్ చేయాలో ఇప్పుడు చూద్దాం..కావాల్సిన వస్తువులు..
సబ్బు నీరు, పాత గుడ్డ లేదా స్పాంజ్... ముందుగా స్టౌ పై ఉండే బర్నర్స్, ప్లేట్స్ తీయండి. మూలల్లో ఏవైనా అవశేషాలు ఉంటే క్లీన్ చేయండి. అయితే ఎక్కువగా స్క్రబ్ చేయడానికి గీస్తే మరకలు, గీతలు పడతాయి. కాబట్టి, సోప్ వేసి కాసేపు నానబెట్టండి.
అయితే క్లీన్ చేసేటప్పుడు బర్నర్స్ హెూల్స్ మూసిపోకుండా చూడండి. ఒకవేళ మూసి పోతే బ్రష్‌తో క్లీన్ చేయడం మంచిది. ఎందుకంటే బర్నర్స్ క్లీన్ చేయకపోతే మంట సరిగ్గా రాకపోవడమే కాదు, ప్రమాదం కూడా.
బర్నర్స్ క్లీన్ చేయడం.. ఇక బర్నర్స్ క్లీన్ చేయడంలో అమ్మోనియా బాగా పనిచేస్తుంది. అందుకోసం అమ్మోనియా కొని ఓ జిప్‌లాక్ బ్యాగ్‌లో రాత్రిపూట బర్నర్స్ అందులో ఉంచి మరుసటి రోజు క్లీన్ చేస్తే బర్నర్స్ బాగా క్లీన్ అవుతాయి.
ఇక స్పాంజిని సోప్ వాటర్‌లో ముంచి స్టౌ ని రాయండి. స్పాంజితో రుద్దండి. ఇలా చేయడం వల్ల నూనె మరకలు, జిడ్డు మరకలు పోతాయి. ఇలా పూర్తి మరకలు పోయాయనుకోగానే మరో స్పాంజి, తడి గుడ్డతో నీట్‌గా తుడవండి. ఇలా చేస్తే చాలు స్టౌ నీట్‌గా అయిపోతుంది. అయితే, ఎక్కువ రోజులు గ్యాస్‌ని క్లీన్ చేయకుండా ఉండొద్దు. కనీసం వారానికి ఓ సారైనా, పది రోజులకి ఓసారైనా క్లీన్ చేయాలి. లేకపోతే ఎక్కువ రోజులు అలానే ఉంటే మరకలు మొండిగా మారి అస్సలు వదలవు. కాబట్టి, ఎప్పటికప్పుడు గ్యాస్‌ని నీట్‌గా క్లీన్ చేయండి.





# అమ్మాయిల దగ్గర కచ్చితంగా ఉండాల్సిన డ్రెస్సెస్ ఇవే..






ఏ అకేషన్ అయినా.. ట్రెండీగా కనిపించాలంటే కొన్ని టిప్స్ పాటించాలి. ఈ టిప్స్‌తో ఫ్యాషన్‌గా కూడా కనిపిస్తారు. మరి ఆ టిప్స్ ఏంటో తెలుసుకోండి. అమ్మాయిల దగ్గర కచ్చితంగా ఉండాల్సిన డ్రెస్సెస్ ఇవే.. సందర్భాన్ని బట్టి డ్రెసెస్ ఎంచుకోవడం కాస్తా కష్టమైన పనే. ఒక్కో సందర్భాన్ని బట్టి. ఒక్కో డ్రెస్ సెలక్ట్ చేసుకోవాలి. డేట్ నైట్, ట్రిప్స్, ఫంక్షన్స్ ఇలా ఎన్నో సందర్భాలు ఉంటాయి. వాటన్నింటికీ ఒకటే డ్రెస్ వేసుకెళ్ళలేం. సో.. అకేషన్‌ని బట్టి, డ్రెస్సెస్ వేసుకోండి. అందుకోసం కొన్ని ఫ్యాషన్ మెళకువలు పాటించాలి. కొన్ని డ్రెస్సెస్ వార్డ్‌రోమ్‌లో కచ్చితంగా ఉండాలి. అవేంటో ఇప్పుడు చూద్దాం.
క్యాజువల్ వేర్.. క్యాజువల్ షర్ట్, టాప్, ట్యూనిక్‌తో మ్యాచింగ్ ప్యాంట్స్ కూడా వేసుకోవచ్చు. వీటికి లూజ్‌గా ఉండే షర్ట్స్ బెస్ట్ కాంబినేషన్. వీటి వల్ల మీరు ఫ్యాషన్‌గా కనిపించడమే కాకుండా, కంఫర్ట్‌గా కూడా ఫీల్ అవుతారు. టీ షర్ట్స్, షార్ట్స్ వీటిని ఏ టైమ్‌లో అయినా హ్యాపీగా వేసుకోవచ్చు టీ షర్ట్స్, షార్ట్స్ కంఫర్ట్‌తో పాటు స్టైలిష్ లుక్‌ని కూడా అందిస్తాయి. డెనిమ్ షార్ట్స్, కలర్ ఫుల్ టీ షర్ట్స్ ఇప్పుడు ఫుల్ ట్రెండింగ్‌లో ఉన్నాయి.
మ్యాక్సీ డ్రెస్సెస్.. మ్యాక్సీ డ్రెస్సెస్ కూడా చాలా కంఫర్ట్ డ్రెస్సెస్ అని చెప్పొచ్చు. షాపింగ్, ట్రిప్‌కి వెళ్ళినప్పుడు వీటిని హ్యాపీగా వేసుకోవచ్చు. ఈ డ్రెస్సెస్ స్లీవ్ లెస్ అయినా, స్ట్రాప్ లెస్ అయినా, స్లీవ్స్ అయితే చాలా కంఫర్ట్‌గా ఉంటాయి. ఇవి నార్మల్ జ్యువెలరీతో చాలా బాగా సెట్ అయిపోతాయి.
సన్ డ్రెస్సెస్.. ఇవి ఈజీగా, స్టైలిష్‌గా కూడా ఉంటాయి. ఇలా ప్రింటెడ్ స్లీవ్ డ్రెస్సెస్. వేడిగా ఉన్నప్పుడు హ్యాపీగా వేసుకోవచ్చు. ఇందులో ఫుల్ లెంథ్, నీ లెంథ్, మోకాళ్ళ కిందకి ఇలా చాలా రకాల్లో ఉంటాయి. ఇవి ఇప్పుడు ఫుల్ ట్రెండింగ్ డ్రెస్సెస్ అని చెప్పొచ్చు.
జంప్ సూట్..ఇవి సాధారణ బట్టలే. అయితే, మాల్‌కి వెళ్ళడం, సినిమాలు, బయటకి వెళ్ళినప్పుడు వీటిని వేసుకోవచ్చు. డెనిమ్ జంప్ సూట్ బావుంటుంది. వీటికి లైట్ వెయిట్ జ్యూవెలరీ, నార్మల్ ఫుట్ వేర్ చాలా బావుంటుంది. అంతేకాకుండా, వీటిని మీ కలర్‌కి నప్పేవి సెలక్ట్ చేసుకోండి.



# భయపడిన రష్మిక..



విజయ్ దేవరకొండ అంటే ఎంతో ఇష్టం చూపించే రష్మిక మందానా... ఓ ఇంటర్వ్యూలో విజయ్‌ని మొదట చూసినప్పుడు భయపడిన విషయాన్ని వెల్లడించింది. "నాకు కొత్త వ్యక్తులతో కలవాలన్నా, అట్టడుగు గా మాట్లాడాలన్నా కొంచెం బెరుకు ఉంటుంది. గీత గోవిందం షూటింగ్ సమయంలో తొలిసారి విజయ్‌తో నటించాల్సి వచ్చినప్పుడు భయంగా అనిపించింది. కానీ అతడిలో ఉన్న కూల్‌నెస్, ఫ్రెండ్లీ నేచర్ వలన చాలా త్వరగా జెల్ అయ్యాను. ఆ అనుభవం ఇప్పటికీ గుర్తొస్తే నవ్వొస్తుంది" అని రష్మిక తెలిపింది. ప్రస్తుతం వీరిద్దరి రిలేషన్‌పై మరోసారి చర్చ జోరుగా సాగుతోంది.

'ఛలో' సినిమాతో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చింది కన్నడ కస్తూరి రష్మిక మందానా. ఆ తర్వాత వరుస సినిమాలతో బిజీగా మారిపోయి ఇప్పుడు ఏకంగా పాన్ ఇండియా హీరోయిన్ అయిపోయింది. యానిమల్, పుష్ప 2, ఛావా సినిమాలతో ఆమె రేంజ్ ఎక్కడికో వెళ్లిపోయింది. ఇక రౌడీస్టార్ విజయ్ దేవరకొండతో ఆమె ప్రేమాయణం ఎప్పుడూ వైరల్ అవుతూనే ఉంటుంది. వీరిద్దరు కలిసి గీత గోవిందం, డియర్ కామ్రేడ్ సినిమాల్లో నటించారు. కొన్నాళ్లుగా వీరిద్దరు ప్రేమలో ఉన్నారని వార్తలొస్తున్నారు ఈ జంట నేరుగా స్పందించిన దాఖలాలు లేవు. అయితే ఒకరి పుట్టినరోజుకి ఒకరు విషెస్ చెప్పుకోవడం, తరుచూ సీక్రెట్‌గా విహారయాత్రలకు వెళ్లి ఫోటోలతో నెటిజన్లకు దొరికిపోవడం జరుగుతూనే ఉంటుంది.

తాజాగా విజయ్ దేవరకొండ పుట్టినరోజు (మే 9) సందర్భంగా రష్మిక మందానా విషెస్ చెప్పింది. హ్యాపీ బర్త్ డే విజ్జి.. నువ్వెప్పుడూ ఇలా సంతోషంగా, ఆరోగ్యంగా, నవ్వుతూనే ఉండాలని కోరుకుంటున్నాను.. కోరుకున్న ప్రతీది అందుకోవాలని ఆకాంక్షిస్తున్నాను అని రష్మిక శుభాకాంక్షలు తెలిపింది. రష్మిక పోస్ట్‌కు విజయ్ స్పందిస్తూ... క్యూటెస్ట్ అని లవ్ సింబల్స్ షేర్ చేశాడు. నువ్వు కోరుకున్న ప్రతీదీ నీకు చేరేలా చేయాలని ఆ దేవుడ్ని ప్రార్థిస్తున్నాను అని విజయ్ రిప్లయ్ ఇచ్చాడు.

విజయ్ దేవరకొండ అంటే అంత ప్రేమ చూపించే రష్మిక.. తనని చూసి ఓసారి భయపడిందన్న విషయం మీకు తెలుసా.. గతంలో ఓ ఇంటర్వ్యూలో రష్మిక ఈ విషయాన్ని చెప్పుకొచ్చింది. 'కొత్త వ్యక్తులను కలవాలన్నా.. భయపడాలన్నా నాకు కాస్త బెరుకు. అందుకే 'గీత గోవిందం' సినిమా షూటింగ్ సమయంలో విజయ్ దేవరకొండతో తొలిసారి నటించేటప్పుడు భయపడ్డాను. అయితే విజయ్ చాలా కూల్‌గా ఉంటాడు. అతడు సెట్లో ఉంటే పాజిటివ్ వాతావరణం ఉంటుంది. అందుకే చాలా త్వరగా తనతో కలిసిపోయా. అందుకే షూటింగ్ చాలా సాఫీగా సాగిపోయింది. అయితే విజయ్‌ని తొలిసారి చూసి భయపడిన విషయం తలుచుకుంటే ఇప్పుడు నవ్వొస్తుంది' అని చెప్పుకొచ్చింది రష్మిక మందానా.

# సైనికులు పోరాడుతుంటే మీకు సిగ్గుగా లేదా..



పాకిస్తాన్‌తో ఉద్రిక్తతల సమయంలో భారత సైన్యం పోరాటం చేస్తుంటే, బీజేపీ మాత్రం నీచ రాజకీయాలు చేస్తోందంటూ నటుడు ప్రకాశ్ రాజ్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. "సరిహద్దుల్లో జవాన్లు ప్రాణాలతో పోరాడుతుంటే, దేశమంతా ఐక్యంగా నిలుస్తుంటే, బీజేపీ మాత్రం మత విద్వేషాలు రెచ్చగొట్టే పని చేస్తోంది. ఇలాంటి నీచబుద్ధి రాజకీయాలు భారతీయ మతోన్మాదుల పార్టీకి తగునా? సిగ్గు అనిపించదా?" అంటూ ఎక్స్‌లో ప్రశ్నించారు. దేశ సంక్షోభ సమయంలో కూడా బీజేపీ తీరుపై ప్రకాశ్ రాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి.

ఓ వైపు ఇండియా – పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్తతలు జరుగుతుండగా మరోవైపు దేశం లోపల ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారు. బీజేపీ అంటేనే అంతెత్తున ఎగిరిపడే సినీనటుడు ప్రకాశ్రాజ్ తాజాగా ఆ పార్టీని టార్గెట్ చేశారు. బీజేపీ చేసిన ఓ పోస్టును ప్రస్తావిస్తూ ఓ రేంజ్‌లో కౌంటర్ చేశారు. భారత్– పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలోనే బీజేపీ ఓ వీడియోను షేర్ చేసింది. యూపీఏ పదేళ్ల పాలనలో దేశంలో జరిగిన ఉగ్రదాడుదలను ప్రస్తావిస్తూ.. అప్పటి ప్రభుత్వంలా మోదీ ప్రభుత్వం చేతులు ముడుచుకుని కూర్చోదని.. ఉగ్రవాదానికి మద్దతిచ్చే దేశంతో శాంతి చర్చలు ఉండవని ట్వీట్ చేసింది.

ఈ ట్వీటే ప్రకాశ్‌రాజ్‌కి ఆగ్రహం తెప్పించింది. ఓ వైపు శత్రు దేశమైన పాకిస్థాన్‌తో ఇండియన్ ఆర్మీ వీరోచితంగా పోరాడుతుంటే బీజేపీ మాత్రం సోషల్‌మీడియా వేదికగా నీచబుద్ధిని చూపిస్తోందంటూ ప్రకాశ్‌రాజ్ మండిపడ్డారు. 'సంక్షోభ సమయంలో సైన్యం యుద్ధం చేస్తోంది. సరిహద్దుల్లో మన పౌరులు రక్తమోడుతున్నారు. దేశమంతా ఐక్యంగా పోరాడుతుంటే కొందరు మతోన్మాద మూరు?లు మాత్రం నీచమైన రాజకీయాలకు పాల్పడుతున్నారు. ఇలాంటి నీచ రాజకీయాలు చేస్తున్నందుకు భారతీయ మతోన్మాదుల పార్టీకి సిగ్గు అనిపిండం లేదా? అని ప్రకాశ్‌రాజ్ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు.

పహల్గామ్ ఉగ్రదాడి.. ఆ తర్వాత దానికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌తో ఇరుదేశాల మధ్య తీవ్ర ఘర్షణ వాతావరణం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. రాత్రి కాగానే డ్రోన్లు, క్షిపణులతో భారత్‌లోని సరిహద్దు రాష్ట్రాలే లక్ష్యంగా పాకిస్తాన్ జరుపుతున్న దాడులను ఇండియన్ ఆర్మీ సమర్థవంతంగా తిప్పికొడుతోంది. సరిహద్దుల్లో పాక్ సైన్యం కాల్పులకు కూడా ధీటుగా జవాబిస్తోంది. అదే సమయంలో పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలు, సైనిక స్థావరాలే లక్ష్యంగా భారత దళాలు భీకర దాడులకు పాల్పడుతున్నాయి. ప్రస్తుతం రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరుకున్నాయి. అయితే ఈ భారత్ జరుపుతోన్న దాడులకు బీజేపీ రాజకీయంగా వాడుకుంటోందని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రకాశ్‌రాజ్ ట్వీట్ వైరల్‌గా మారింది.

# భారత సైన్యానికి విరాళం



భారత సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ, టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ తన పెద్ద మనసు చాటుకున్నారు. తన పుట్టినరోజు సందర్భంగా 'రౌడీ వేర్' ద్వారా వచ్చే లాభాల్లో కొంత భాగాన్ని భారత సైన్యానికి విరాళంగా ఇవ్వనున్నట్లు ప్రకటించారు.

భారత సరిహద్దు ప్రాంతాల్లో పాకిస్థాన్ దుస్సాహసానికి ఒడిగడుతూనే ఉంది. మరోసారి తన వక్రబుద్ధి చూపిస్తూ దాడులు చేయడానికి ప్రయత్నిస్తోంది. ఎయిర్ పోర్టులను టార్గెట్ చేస్తూ డ్రోన్లను ప్రయోగించింది. అయితే దాయాది చర్యలను భారత సైన్యం తిప్పి కొడుతోంది. పాక్ దాడులను సమర్థవంతంగా ఎదుర్కొంటున్న భారత సైనికులకు యావత్ దేశం మద్దతుగా నిలుస్తోంది. సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా సైన్యాన్ని కొనియాడుతూ పోస్టులు పెడుతున్నారు. ఈ క్రమంలో హీరో విజయ్ దేవరకొండ కీలక ప్రకటన చేసారు.

పహల్గాం ఉగ్రదాడికి ప్రతి చర్యగా ఇండియన్ ఆర్మీ 'ఆపరేషన్ సిందూర్' నిర్వహిస్తోన్న సంగతి తెలిసిందే. పాక్ లోని టెర్రరిస్టుల స్థావరాలపై దాడులు చేసి, అనేకమంది ఉగ్రవాదులను అంతం చేశారు. దేశం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడుతున్న భారత సైనికులకు సెల్యూట్ చేస్తూ సినీ సెలబ్రిటీలు పోస్టులు పెడుతున్నారు. భారత్ మాతాకీ జై అంటూ మరింత ధైర్యంగా ముందుకు సాగాలని ప్రోత్సహిస్తున్నారు. విజయ్ దేవరకొండ శుక్రవారంతో 36 ఏళ్లు పూర్తి చేసుకున్నారు. పుట్టినరోజు సందర్భంగా తన మంచి మనసు చాటుకున్నారు. తన 'రౌడీ వేర్' లాభాల్లో కొంత భాగాన్ని భారత సైన్యానికి విరాళంగా ఇవ్వనున్నట్లు ప్రకటించారు. కేవలం మేడ్ ఇన్ ఇండియా మాత్రమే కాదు, మేడ్ ఫర్ ఇండియా అంటూ ఈ మేరకు ఓ వీడియోని సోషల్ మీడియాలో పంచుకున్నారు. "ఈ ఏడాది విజయ్ పుట్టినరోజు సెలబ్రేషన్స్ గురించి కాదు. ఇది కొంచెం ఆనందాన్ని వ్యాప్తి చేయడం కోసం. ఇలాంటి క్లిష్ట సమయాల్లో, మనకు అన్నీ ఇచ్చిన దేశానికి తిరిగి ఇవ్వడం మన బాధ్యత అని మేము అర్థం చేసుకున్నాము. రాబోయే కొన్ని వారాల పాటు, 'రౌడీ వేర్' ఆదాయంలో కొంత భాగాన్ని భారత సాయుధ దళాలకు విరాళంగా ఇవ్వబడుతుంది. జై హింద్." అని తెలియజేశారు.ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న సవాళ్ల నేపథ్యంలో, దేశ రక్షణలో ఉన్న సైనికులకు మద్దతుగా విరాళం ప్రకటించడంపై అందరూ విజయ్ ను అభినందిస్తున్నారు. ఇది ఎందరికో స్ఫూర్తినిస్తుందని కామెంట్స్ చేస్తున్నారు. ఇక విజయ్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా ప్రతీ ఏడాది మాదిరిగానే దేవరకొండ బర్త్ డే ట్రక్ ద్వారా హైదరాబాద్, పరిసర ప్రాంతాల్లో ఉచితంగా ఐస్‌క్రీమ్‌లను పంపిణీ చేశారు.

# ఒసామా బిన్ లాడెన్, పర్వేజ్ ముషార్రఫ్ ఫోటోలు

దేశ భక్తి సినిమాలు, ఫ్యామిలీ డ్రామాలు, ప్రేమ కథా చిత్రాలతో ప్రేక్షకులను అలరించిన దర్శకుడు కృష్ణవంశీ. ఒకప్పుడు టాలీవుడ్ స్టార్ హీరోల్లో ఒకరిగా రాణించిన ఆయన.. గత కొంతకాలంగా తన రేంజ్ కు తగ్గ సక్సెస్ సాధించలేకపోతున్నారు. ఇక సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ తన అభిప్రాయాలను నిర్భయంగా వ్యక్తం చేస్తుంటారు. ఏ విషయం మీదైనా ముక్కు సూటిగా మాట్లాడే కృష్ణవంశీ.. ఓల్డ్ సిటీలో ఒసామా బిన్ లాడెన్, పర్వేజ్ ముషార్రఫ్ ఫోటోలు కనిపించడం గురించి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు.



కృష్ణవంశీ దర్శకత్వంలో దేశభక్తి ప్రధానంగా తెరకెక్కిన సినిమా 'ఖడ్గం'. 2002లో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ సక్సెస్ సాధించింది. కృష్ణవంశీ ఓ ఇంటర్వ్యూలో ఈ సినిమా తీయడానికి ప్రేరేపించిన అంశాల గురించి మాట్లాడారు. "ఒకసారి ఓల్డ్ సిటీకి ఓ పని మీద వెళ్ళినప్పుడు, ఒక స్పేర్ పార్ట్స్ షాప్ లో ఒకతను ఒసామా బిన్ లాడెన్ పోస్టర్స్ పెట్టుకొని ఉన్నాడు. అప్పటికి ఒక ఏడాది ముందే అమెరికా మీద ఎటాక్స్ జరిగాయి. దాన్ని గొప్పగా ఫీల్ అయి, కాంప్లిమెంట్ గా ఆ ఫోటో పెట్టుకున్నాడు. అది నాకు తప్పు అనిపించింది. అది కరెక్ట్ కాదు కదా.. పైగా షాప్ కి వచ్చిన వాళ్లు దానిపై ఏమి రియాక్ట్ అవ్వకుండా సైలెంట్ గా వెళ్ళిపోతున్నారు. మరొకడు ఆటో వెనకాల అప్పటి పాకిస్తాన్ జనరల్ పర్వేజ్ ముషార్రఫ్ ఫోటో పెట్టుకున్నాడు"

"మన దేశంలో, మన రాష్ట్రంలో ఉంటూ మన వ్యతిరేక శక్తుల ఫోటోగ్రాఫ్స్ ఎలా పెట్టుకోగలిగారు? అలా ఎలా తిరుగుతున్నారు? ఎవరూ ఎందుకు రియాక్ట్ అవ్వడం లేదు? ఎక్కడో తప్పు జరుగుతోంది అనిపించింది. తప్పు వాళ్ళదా? వీళ్ళదా? సొసైటీదా? ప్రభుత్వానిదా? ఎడ్యుకేషన్ సిస్టమ్ దా? అని ఆలోచించాను. అందరూ హ్యాపీగా బ్రతుకుతున్నారు కదా? రంజాన్ మాసంలో హైదరాబాద్ లో ఉన్నవారు అందరూ ఓల్డ్ సిటీకి వెళ్లి బిర్యానీ తింటారు.. స్వీట్స్ ఎంజాయ్ చేస్తారు. ఒక వెయ్యి సంవత్సరాలుగా హిందూ ముస్లింలు కలిసి బ్రతుకుతున్నారు. ఇలాంటి చిన్న చిన్న ఇష్యూస్ వల్ల అనవసరంగా వారి మధ్య చీలికలు రావడం కరెక్ట్ కాదు."

"మనం దేశభక్తి, జాతీయ భావం ఫీల్ అవ్వడం లేదు. ఫీల్ అయినా బయటకు చెప్పడం లేదు. ఎవరికి వాళ్లు మనకెందుకులే అని వెళ్లిపోతున్నారు. దీని మీద సినిమా చేయొచ్చా? అని అక్కడ నుంచి ఆలోచన మొదలైంది. ఎలాంటి సినిమా తీయాలి? ఎంత ఎంటర్టైన్మెంట్, ఎడ్యుకేషన్ ఇవ్వొచ్చు? అని ఆలోచించా. నేషనలిజం అనేది చిన్న పాయింట్ కాదు. మొదటి శతాబ్దం నుంచి 1947 వరకు ఏమి జరిగింది? రామాయణం, మహాభారతం ఏంటి? నార్త్ ఇండియా, సౌత్ ఇండియా ఏంటి? జంబూ ద్వీపం ఏంటి? అశోకుడు, రాణా ప్రతాపుడు, శివాజీ, రాజరాజ చోళులు, కళింగులు, గుప్తులు, మౌర్యులు.. ఇలా చరిత్ర అంతా తవ్వి అక్కడి నుంచి కథ రాయడం మొదలుపెట్టా. విభజన ఎలా జరిగింది? ఏ బేసిస్ మీద చేసారు? రీజన్ ఎవరు? పాకిస్థాన్ ఎలా ఏర్పడింది? 1971లో బంగ్లాదేశ్ ఎలా ఏర్పడింది? కార్గిల్ ఇష్యూ ఏంటి? పీఓకే ఏంటి?.. ఇలా కల్చర్, హిస్టరీని తెలుసుకొని హైదరాబాద్ ని ఒక క్యారక్టర్ గా తీసుకున్నాం"

"హైదరాబాద్ లో ముస్లింలు, హిందువులతో పాటుగా రకరకాల మతాలవారు ఉంటారు. మనది భిన్నత్వంలో ఏకత్వం. వేర్వేరు మతాలు, కులాలు, రాష్ట్రాలు, భాషలు ఉంటాయి. అందరూ కలిసి ఒకే ప్లేస్ లో ఎంతో హ్యాపీగా బతుకుతున్నారు. ఇది మన ఇండియా గొప్పదనం. దాన్ని ఎలా చెప్పాలి అనే ఆలోచనతో కథ ఫామ్ చేసుకున్నా. జాతీయ జెండాలో ఉన్న మూడు కలర్స్ ని రిప్రజెంట్ చేసేలా మూడు క్యారెక్టర్స్ ని తీసుకుని, వాళ్ళతో కథ చెప్పే విధంగా సినిమా రూపొందించా" అంటూ 'ఖడ్గం' తెర వెనుక స్టోరీని కృష్ణ వంశీ వివరించారు.

# ఎవరికీ భయపడేదిలేదు..

ఇండియా పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో భారత జవాన్ల ధైర్యాన్ని ప్రశంసిస్తూ ఓ పోస్ట్ పెట్టిన ఆమెను కొంతమంది నెటిజన్లు ట్రోల్ చేశారు. అయితే వారిపై స్పందించిన సెలీనా, "నన్ను అన్‌ఫాలో చేయాలనుకుం టే గర్వంగా చేయండి. నేను నా దేశం పక్షాన నిలబడతాను, ఎప్పుడూ క్షమాపణ చెప్పను" అని ఘాటుగా సమాధాన మిచ్చారు. ఆస్ట్రియాలో నివసిస్తున్నప్పటికీ తన ఆత్మ మాత్రం భారతదేశంలో ఉందని ఆమె అన్నారు. ఉగ్రవాదులకు అడ్డాగా మారిన పాకిస్థాన్‌కి ఇండియన్ ఆర్మీ చుక్కలు చూపిస్తోన్న సంగతి తెలిసిందే. మన ఆడపడుచుల నుదుటిన సింధూరాన్ని చెరిపేసిన ముష్కరుల ఆట కట్టించేందుకు భారత ప్రభుత్వం 'ఆపరేషన్ సింధూర్' పేరుతో ప్రతీకారం తీర్చుకుంటోంది. అలాగే పాక్ ప్రయోగించే డ్రోన్లు, మిస్సైళ్లను సమర్థంగా తిప్పికొడుతోంది. ఈ నేపథ్యంలోనే సామాన్యుల నుంచి సెలబ్రెటీల వరకు భారత సైన్యం త్యాగాలను, ధైర్య సాహసాలను కొనియాడుతూ సోషల్‌మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. ఈ నేపథ్యంలోనే భారత్‌ని కొనియాడుతోన్న కొందరు సెలబ్రెటీలకు నెటిజన్ల నుంచి బెదిరింపులు వస్తున్నాయి.

బాలీవుడ్ నటి సెలీనా జైట్లీ తెలుగు వాళ్లకు కూడా పరిచయమే. 1981లో హిమాచల్ ప్రదేశ్‌లోని షిమ్లాలో జన్మించింది. ఆమె తండ్రి కల్నల్ వి.కె. జైట్లీ పంజాబీ హిందూ. ఇండియన్ ఆర్మీలో ఆఫీసర్‌గా పనిచేశారు, తల్లి మీతా ఆఫ్ఘన్ హిందూ. భారత సైన్యంలో నర్సుగా పనిచేశారు. 2004లో మంచు విష్ణు హీరోగా వచ్చిన 'సూర్యం' సినిమాలో హీరోయిన్‌గా నటించిన ఆమె ఆ తర్వాత తెలుగు తెరపై కనిపించలేదు. అడపాదడపా హిందీ సినిమాల్లో నటిస్తూనే 2011లో పీటర్ హాగ్‌ని వివాహం చేసుకుంది. ఆ మరుసటి ఏడాదే కవల పిల్లలకు జన్మనిచ్చి పూర్తిగా ఇంటికే పరిమితమైంది. ప్రస్తుతం భర్త, పిల్లలతో కలిసి ఆస్ట్రియాలో నివాసముంటోంది. భారత్, పాక్ యుద్ధం నేపథ్యంలో సెలీనా.. తన మాతృ దేశమైన భారత్‌ని కొనియాడుతూ కొన్ని పోస్టులు షేర్ చేసింది. అయితే ఈ సందర్భంగా కొందరు ఆమెపై ట్రోలింగ్‌కు పాల్పడ్డారు. ఈ విషయాన్ని చెబుతూ ఆమె తన ఇన్‌స్టా అకౌంట్లో సుదీర్ఘ పోస్టు పెట్టింది. 'భారత్ గురించి మాట్లాడితే సోషల్‌మీడియాలో కొందరు నన్ను అన్‌ఫాలో చేస్తామని బెదిరిస్తున్నారు. అలాంటి వాళ్ల కోసమే ఈ పోస్ట్ పెడుతున్నా.. నా దేశం కోసం స్టాండ్ తీసుకున్నందుకు నేను ఎప్పటికీ ఎవ్వరికీ భయపడే ప్రసక్తే లేదు. ఎవరికీ క్షమాపణలు చెప్పను. ఉగ్రవాదం పేరుతో అమాయకుల ప్రాణాలు తీస్తుంటే నోరు మూసుకుని ఉండాలా. హింసను సమర్శించే వారి వైపు నేను ఎప్పుడూ ఉండను. నా మాటలు నచ్చనివారు, ఉగ్రవాదుల హింసను సమర్థించే వారు ఉంటే నన్ను అన్‌ఫాలో చేసేయండి. నేను శాంతి, సహనం వైపు, నా దేశ సైనికుల వైపే ఉంటాను' అని రాసుకొచ్చింది సెలీనా జైట్లీ.








# ఇది సినిమా కాదు.. ఎమోషన్.. నన్ను క్షమించండి

ఇండియా–పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల సమయంలో 'ఆపరేషన్ సింధూర్' అనే చిత్రాన్ని ప్రకటించిన దర్శకుడు నితిన్ మహేశ్వరి తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నారు. దేశ భద్రతా చర్యల ఆధారంగా సినిమా తీసే ప్రయత్నం సరైనది కాదని నెటిజన్లు మండిపడ్డారు. ఈ సినిమా తనకు పేరు కోసం కాదు, జవాన్ల త్యాగాలను స్మరించుకోవడానికే తీస్తున్నానన్నారు. ఇది సినిమా కాదని.. కోట్లాది మంది భారతీయుల ఎమోషన్ అని నితిన్ అన్నారు.

జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా 'ఆపరేషన్ సింధూర్' పేరుతో ఇండియన్ ఆర్మీ పాకిస్థాన్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసిన సంగతి తెలిసిందే. అందుకు బదులుగా పాకిస్థాన్‌పై ఇండియాపై విఫల దాడులకు యత్నించడం, వాటిని భారత్ ధీటుగా ఎదుర్కోవడం రెండు మూలు రోజులుగా జరుగుతూనే ఉంది. దీంతో రెండు దేశాల సరిహద్దులో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి భారత్ దాడులకు ఎదుర్కోలేకపోతోన్న పాక్.. సరిహద్దు గ్రామాలపై కాల్పులు జరుపుతూ అమాయకుల ప్రాణాలు బలిగొంటోంది.ఉగ్రవాదుల ఏరివేత కోసం భారత ప్రభుత్వం 'ఆపరేషన్ సింధూర్' పేరు పెట్టడం సర్వత్రా చర్చనీయాంశమైంది. భారత మహిళల నుదుటిన సింధూరాన్ని చెరిపేసిన ముష్కరుల ఏరివేతకు ఆ పేరు కరెక్ట్ అని అన్ని వర్గాలు అభిప్రాయపడ్డాయి. మన అక్కాచెల్లెమ్మల నుదుటిన సిందూరం తుడిచేసిన ఉగ్రవాదుల గడ్డపై రక్త సిందూరం పారించేందుకే ఈ పేరు పెట్టారు. ఈ టైటిల్ కోసం బాలీవుడ్ నిర్మాతలు తెగ పోటీపడ్డారు. 15 సంస్థల మధ్య పోటీ నెలకొనగా చివరికి అఫీషియల్ అనౌన్స్‌మెంట్ వచ్చేసింది. ఉత్తమ్ నితిన్ దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమాను నిక్కీ విక్కీ భగ్నానీ ఫిల్మ్స్ బ్యానర్ నిర్మిస్తోంది. ఈ పోస్టర్‌లో సైనిక యూనిఫామ్ వేసుకుని.. రైఫిల్ పట్టుకున్న మహిళ నుదుటున సింధూరం పెట్టుకు ంటూ పవర్‌ఫుల్‌గా కనిపిస్తోంది. బ్యాక్ గ్రౌండ్ లో ఫైటర్ జెట్స్‌తో పాటు యుద్ధభూమిని కళ్లకు కట్టినట్లు చూపించారు. పహల్గాం ఘటన, మన సైనికుల ధైర్య సాహసాలను తెలియ జేసేలా ఈ సినిమా ఉంటుందని మేకర్స్ తెలిపారు.

తప్పు తెలుసుకున్న డైరెక్టర్ నితిన్ మహేశ్వరి బహిరంగ క్షమాపణలు చెప్పారు. 'నాకు ఎవరి మనోభావాలు దెబ్బతీసే ఉద్దేశం లేదు. మన సైనికుల త్యాగాన్ని, ధైర్య సాహసాలని, సమర్థ నాయకత్వాన్ని వెండితెరపై పవర్‌ఫుల్‌గా చూపించాలన్న ఆశతోనే సినిమా తీయాలను కున్నాను. దేశం పట్ల నాకున్న గౌరవాన్ని చాటిచెప్పేందుకే ఇలా చేయాలనుకున్నాను. అయితే నేను సినిమా ప్రకటించిన సమయం కరెక్ట్ కాదనుకుంటా. నా చర్యలపై ఎవరికైనా అసౌకర్యం కలిగితే క్షమించండి. ఇది సినిమా మాత్రమే కాదు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,